# ప్రభాత సమాచారం

https: epaper.prabhathasamacharam.com

ఆదిలాబాద్ Digital Edition

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ శనివారం | 9 ఆగస్టు 2025 | ■ 16 పేజీలు




ఆడపడుచులు తమ మెట్టింటి నుండి పుట్టింటికి వచ్చి సోదరుల ముంజేతికి రక్షా కడతారు. అన్నాచెల్లెళ్ల మధ్య అనురాగానికి ప్రతీకగా కాకుండా సమాజంలో మానవ బంధాలను పెంచడంలోనూ రాఖీ పండుగ దోహదపడుతుందని చెప్పవచ్చు. శ్రావణ పౌర్ణమి సందర్భంగా నిర్వహించే రక్షాబంధన్ వేడుకలు శనివారం ఘనంగా జరగనున్నాయి. ఏటా ఎంతో ఘనంగా జరుపుకునే రాఖీ పండుగ కొన్ని ప్రాంతాల్లో జంద్యాల పౌర్ణమిగా పిలిచే ఈ పండుగ శ్రావణ పౌర్ణమి రోజున జరుపుకుంటారు.

## అన్నా..చెల్లెళ్ల అనుబంధం

- దూర ప్రాంతాల నుంచి స్వస్థలాలకు తోబుట్టువులు
- నేడు రక్షా బంధన్ పర్వదినం

- అనాదిగా భూమి కోసం భుక్తి కోసం తప్పని పోరాటం..
- ఆదివాసీ గూడేల్లో కనీస సౌకర్యాలూ కరువే
- దయనీయ స్థితిలో బతుకులు వెళ్లదీస్తున్న అడవి బిడ్డలు
- ఆదివాసీల జీవితాల్లో వెలుదేదీ
- కనీస సౌకర్యాలూ కరువే..
- ఇప్పటికీ దరిచేరని సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు
- హైటెక్ యుగంలోనూ అస్తిత్వం కోసం పోరాటం..
- విద్య, వైద్యం, రవాణా అంతంత మాత్రమే
- ఇప్పుడు ఉనికి కోసమే పోరాడాల్సిన దౌర్భాగ్యం..!
- అడవి తల్లి ఒడిలో.. మారని అడవి బిడ్డల బతుకులు
- సరైన వైద్యం సదుపాయాలు లేక గాలిలో కలుస్తున్న ప్రాణాలు..
- ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతంలో ఒరిగిందేమిటి..?
- నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం..

8

■ గోండు గూడెం నుంచి ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

**అంతరిక్షంలో డజన్ల కొద్దీ ఉపగ్రహాలను ప్రయోగిస్తున్న దేశం.. అడవి బిడ్డల బతుకులకు పట్టిన 'గ్రహణా'న్ని మాత్రం విడిపించలేకపోతోంది..! ఒకవైపు మైదాన ప్రాంతం అన్ని రంగాల్లో దూసుకుపోతుంటే.. మరోవైపు ఏజెన్సీ ప్రాంతం మనుగడ సాగించేందుకే అవస్థపడుతోంది..!! అభివృద్ధి సంగతి అటుంచితే.. తమ ఉనికిని కాపాడుకునేందుకు, చివరకు తాము బతికే హక్కును సాధించుకునేందుకే పోరాటం సాగించాల్సిన దుస్థితి నెలకొంది..!!** ఆదివాసీలు పచ్చని ప్రకృతి ఒడిలో జీవించే అడవి బిడ్డలు.. సంప్రదాయాలు, కట్టుబాట్లే రాజ్యాంగంగా బతికే వారి జీవన విధానం విభిన్నం.. విలక్షణమైన ఆహార్యం.. ఆసక్తిగొలిపే వస్త్రధారణ, ప్రత్యేకమైన ఆహారపు అలవాట్లు వారి సొంతం.. ఆధునికతకు, అభివృద్ధికి దూరంగా, చట్టాలు, హక్కులు అంటే ఏమిటో తెలియని మరో ప్రపంచంలో గడుపుతున్నారు. అడవి తల్లిని నమ్ముకుని జీవిస్తున్న వారు నిత్యం సమస్యలతో సావాసం చేయాల్సిన దుస్థితి.. పాలకులు పట్టించుకోకపోవడంతో అనేక ఇబ్బందులు పడుతున్నారు. తమ సంస్కృతి, సంప్రదాయాలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ భవిష్యత్తుపై ఆశలతో అడవి ఒడిలో జీనం సాగిస్తున్నారు. తమ సమస్యల సాధన కోసం తరతరాల నుంచి ఉద్యమాలు చేస్తూనే ఉన్నారు.. ఇంకా ఉద్యమాలు కొనసాగుతూనే ఉన్నాయి.. నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం..



కొమురం భీం భార్య సోంబాయి



# ఆది నుంచీ అదే వేదన..!

# ఉద్యమాలే ఊపిరిగా



## వరలక్ష్మీ వందనం

- భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం
- శోభాయమానంగా గృహాలు
- పిండి వంటలతో నైవేద్యం..
- కిటకిటలాడిన ఆలయాలు





16

## తీరు మార్చుకోకుంటే బుద్ధి చెబుతా

- కోవలక్ష్మి చేసిన అభివృద్ధి కనిపించడం లేదురా...
- చదువు ఉంటే సరిపోదు.. ఎలా మాట్లాడాలో నేర్చుకో
- అధికారులు కాంగ్రెస్ కార్యకర్తల వ్యవహరిస్తున్నారు
- విలేకరుల సమావేశంలో ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవలక్ష్మి..

వేయని రోడ్డుకు బిల్లు.. ఖజానాకు చిల్లు..

## క్రిమినల్ చర్యలకు రంగం సిద్ధం

- కదిలించిన 'ప్రభాత సమాచారం' కథనం.. కదిలిన యంత్రాంగం
- ఎడ్‌బిడ్ రోడ్డు వ్యవహారంపై నిర్మల్ జిల్లా కలెక్టర్ సీరియస్
- పోలీసులకు ఫిర్యాదు చేసిన తహసీల్దార్
- అధికారుల చర్యలు



16





16

## 'ఉయ్యాల' సెంటర్

- పసికందులను పడేయకుండా ఏర్పాట్లు
- కార్యక్రమం అమలుకు కలెక్టర్ ఆదేశాలు
- ప్రారంభించిన డీసీహెచ్, డీఎంహెచ్‌వో



# గుండాల గ్రామం.. సమస్యలతో సహవాసం

## పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు - రోడ్డు సౌకర్యం లేక తీవ్ర ఇబ్బందులు

**తిర్యాణి, ఆగస్టు 8 24 (ప్రభాత సమాచారం)**
ఆ గ్రామం నేలంతా రాతి మయం.. వ్యవసాయానికి ఏ మాత్రం అనువుగా ఉండదు. అయినా ఎలాంటి రసాయనిక ఎరువులు వాడకుండా సేంద్రీయపద్ధతుల్లో వ్యవసాయం చేస్తూ అధిక దిగుబడులు సాధిస్తూ వ్యవసాయంలో ఆదర్శ గ్రామంగా గుర్తింపు పొందింది. గ్రామంలోని బొజ్జు అనే యువకుడి ఆలోచనతో రాతినేలపై చెరువుమట్టి పోసి బహిరంగ మార్కెట్‌లో డిమాండ్‌ఉన్న పంటలు పండిస్తున్న గ్రామమే తిర్యాణి మండలంలోని గుండాల. చుట్టూపచ్చని అడవితో ఎంతో ఆహ్లాకర మైన వాతావరణం కలిగిన గ్రామంలో మౌలిక సదు పాయాలు లేక గ్రామస్థులు నానాతంటాలు పడు తున్నారు. గుండాల గ్రామపరిధిలో ఏడు గూడేలు ఉండగా వెయ్యికి పైగా జనాభా నివసిస్తున్నారు.

**కాలమేదైనా కాలినడకే దిక్కు..**

మండలంలోని గుండాల గ్రామస్థులకు కాలమే దైనా కాలినడకనే దిక్కు. ఆరుకిలోమీటర్లు దట్ట మైన అటవీ ప్రాంతం గుండాలవస్తే తప్పవాళ్ల కనీస అవసరాలు తీరవు. గ్రామ పరిధిలో ప్రజలు నిత్యావసర సరుకులు, అంగన్‌వాడీ సరుకులు, వైద్యం, ఉన్నత విద్య, పెన్షన్ వంటి అవసరాల కోసం కాలినడకన మూడు వాగులు దాటి ఆరు కిలోమీటర్ల దూరంలో ఉన్న రొంపల్లి గ్రామానికి చేరుకోవాలి. అక్కడినుంచి వాహనాల ద్వారా మండల కేంద్రానికి చేరుకోవాల్సి ఉంటుంది. ప్రతినెల రేషన్‌బియ్యం,ఇతర నిత్యావసర సరుకులు నెత్తిపై మోసుకుంటూ రావడం కష్టతరంగా ఉందని వారు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ పరిధిలో ఉన్న రెండుగిరిజన ప్రాథమిక పాఠశాలల్లో మూడో తరగతివరకు మాత్రమే తరగతులను నిర్వహిస్తున్నారు. అనంతరం వసతిగృహా లకు వెళ్లలేక చిన్నారులు మూడోతరగతిలోనే చదువు మానేస్తూ మేకలకాపరులుగా వ్యవసాయ కూలీలుగా మారుతున్నారు. సమస్యల పరిష్కారంకోసం అధికారులు, ప్రజాప్రతినిధులకు ఎన్నోసార్లు విన్నవించినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# టీబీ ముక్త్ భారత్ అభియాన్ ప్రారంభం

**లక్షెట్టిపేట, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
మండలంలోని ఊత్కూర్, ఇటిక్యాలలో శుక్రవారం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆదేశాల మేరకు టీబీ ముక్త్ భారత్ అభియాన్‌ను ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో 60 మందికి లక్షెట్టిపేట సివిల్ ఆసుపత్రికి 102 వాహనాల్లో తీసుకెళ్ళి ఎక్స్ రే తెమడ పరీక్షలు చేశారు. మరో 50 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించి వారికి మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట్రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ సతీష్ కుమార్, ఆర్ బీఎస్కే వైద్యులు డాక్టర్ శరత్ బాబు, డాక్టర్ శోభ, టీబీ జిల్లా కో-ఆర్డినేటర్ సురేందర్, జిల్లా ఎన్సీడి డీపీసి లక్ష్మణ స్వామి, సూపర్ వైజర్లు సురేష్, శోభ, మార్త, ఎంఎల్ హెచ్ పి మౌనిక,హెల్త్ అసిస్టెంట్లు గఫూర్,ఇసాక్ అహ్మద్, ఏఎన్ఎం విజయదర్శిని, చిలకమ్మ, ఆశావర్కర్స్ పాల్గొన్నారు.



# ఫ్రీ బస్సుకు ఆధార్ అప్డేట్ అవసరమే



**ముథోల్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి మహాలక్ష్మి పథకంలో భాగంగా ఉచిత బస్సు ప్రయాణానికి, ఆధార్ అప్డేట్ తప్పకుండా అవసరమేనని సంబంధిత అధికారులు తెలిపారు. ఆధార్ కార్డుపై ఫొటోతో పాటు, తెలంగాణ చిరునామా అప్డేట్ ఉండాలని స్పష్టం చేశారు. ఇటీవల నిర్మల్ జిల్లా భైంసా నుండి నిజామాబాద్ వెళ్తున్న కొందరు మహిళలు పాత ఏపీ ఆధార్ కార్డు చూపించగా, కండక్టర్ జీరో టికెట్ ఇవ్వడానికి నిరాకరించారు.

# వాతావరణం మార్పులతో పంటలకు చీడపీడలు

**వ్యవసాయ విస్తీర్ణాధికారి ఎం నారాయణ**
**సోనారి, హంపోలి, గోడాపూర్ తదితర గ్రామాల్లో**
**సోయా, పత్తి పంటల పరిశీలన**




**కుభీర్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
తరచూ వాతావరణంలో మార్పుల కారణంగానే రైతులు సాగు చేసుకున్న పంటలకు అధికంగా చీడపీడలు ఆశిస్తున్నాయని వ్యవసాయ విస్తీర్ణ అధికారి ఎం నారాయణ రైతులకు సూచించారు. నిర్మల్ జిల్లా కుభీర్ మండలం సోనాలి క్లస్టర్ లోని సోనారి, హంపోలి, గోడపూర్ తదితర గ్రామాలలో ఆయన పలువురి రైతుల పంట క్షేత్రాలకు వెళ్లి పత్తి, సోయా పంటలను రైతులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. సోయబీన్ పంటలో వాతావరణంలో ఉష్ణోగ్రత మారడం వల్ల చీడపీడలు ఎక్కువగా ఆశించడం జరుగుతుందని, ముఖ్యంగా లద్దెపురుగు, పల్లాకు తెగులు, కాండంకుళ్లు తెగులు ఆశించి పంటలను నష్టం చేస్తున్నాయని రైతులకు సూచించారు. లద్దెపురుగు నివారణకు థాయోడికార్బ్ 1.5 గ్రా॥లీటర్ నీటికి, ఇమో మిక్టిన్ బింజొఇట్ 0.5 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని, కాయకుళ్లు నివారణకు టెబ్యుకోనాజోల్ మరియు సల్ఫర్ 2.5లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసుకోవడంతో చీడపీడల నుంచి పంటలను రక్షించుకోగలుగుతామని నసూచించారు.

# ఆదిలాబాద్‌లో ఘనంగా పండుగ సాయన్న జయంతి

**నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ, పేదలకు అండగా నిలిచి అమరుడైన పండుగ సాయన్న**
**పండుగ సాయన్నకు ఘన నివాళి**




**ఆదిలాబాద్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
చరిత్రకారుల మరిచిన బహుజన పోరాటయోధుడు నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ పోరాటాన్ని నడిపి పేద ప్రజలకు అండగా నిలిచిన ముదిరాజు ముద్దుబిడ్డ తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న విగ్రహాన్ని రాష్ట్ర రాజధాని లోని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని పలువురు ముదిరాజ్ సంఘాల నేతలు డిమాండ్ చేశారు ఈ మేరకు శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో ఆయన విగ్రహ ఏర్పాటు స్థలంలో నిర్వహించిన పండుగ సాయన్న 135 జయంతి కార్యక్రమంలో పాల్గొన్న పలువురు ఆయనకు ఘనంగా నివాళులర్పించి రాష్ట్ర ప్రభుత్వం ముదిరాజులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పట్టణ అధ్యక్ష కార్యదర్శులు దారవేణి రాము దార్శరవి కోశాధికారి బొజ్జ సంతోష్ , అఖిల భారత కోలి సమాజ్ జాతీయ కార్యవర్గ సభ్యులు డాక్టర్ బొజ్జ నారాయణ ముదిరాజ్ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలేంద్ర శివయ్య ముదిరాజ్ తదితరులు డిమాండ్ చేశారు బహుజన వర్గాల కోసం పండుగ సాయన్న జరిపిన పోరాటపటిమను చరిత్ర పుటల్లో కనుమరుగు కాకుండా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు బొమ్మెన లక్ష్మన్న ముదిరాజ్ దుగ్గిన పోచన్న ముదిరాజ్ బుట్టి శివకుమార్ ముదిరాజ్ పులి నగేష్ ముదిరాజ్ పులి రాజేష్ ముదిరాజ్ దాసరి రాము ముదిరాజ్ కొండ వెంకటి ముదిరాజ్ బొమ్మన పోచన్న ముదిరాజ్ ఇండ్ల భూమన్న ముదిరాజ్ ఓరుగంటి శ్రీనివాస్ ముదిరాజ్ దార్శా శ్రీనివాస్ ముదిరాజ్ ఇండ్ల గణేష్ ముదిరాజ్ శ్రీకాంత్ ముదిరాజ్, ఈగలపోచ్చన్న ముదిరాజ్ మందుల దాసు ముదిరాజ్, బొమ్మెన భూమన్న ముదిరాజ్ కురాకుల పెంటన్న ముదిరాజ్, నాయుడు నారాయణ ముదిరాజ్ మామిళ్ళ రాములు ముదిరాజ్ సలేంద్ర రాజు ముదిరాజ్, నాయిని సురేష్ ముదిరాజ్, పట్టణ కుల బోయిలు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# నీటి సమస్య పరిష్కారించాలని ఖాళీ బిందెలతో నిరసన

**కాసిపేట, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
నీళ్లు లేక వాగులో స్నానాలు చేస్తున్నామని మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలోని కోమటిచేను గ్రామ పంచాయతీకి చెందిన సామగూడ గ్రామానికి చెందిన మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం ఖాళీ బిందెలతో తమ బాధను మహిళలు వివరించారు. ఎన్ని సార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నీళ్లకు బాగా గోస పడుతున్నామన్నారు. నీళ్లు లేక వాగులోకి వెళ్లి అక్కడే బట్టలు ఉతుక్కొని అక్కడే స్నానాలు చేసి వస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. సామగూడెలో 26 కుటుంబాలు జీవిస్తుండగా బోర్ మోటార్ నీళ్లపై ఆధారంగా ఉన్నామన్నారు. మిషన్ భగీరథ నీళ్లు ఎప్పుడో ఒక సారి రావడం, గ్రామంలో ఉన్న చేతి పంపు సరిపోకపోవడంతో నీళ్లకు తీవ్ర గోస పడుతున్నామని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలో ప్రధాన నీటి వనరులు బోర్ మోటార్ కాగా అది ఆరు నెలలుగా రిపేర్లో ఉండడంతో నీళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. బోర్ మోటార్ మరమ్మత్తులు చేసే వారు లేరని, అధికారులకు ఎన్ని సార్లు చెప్పినా పట్టించుకునే



దిక్కే లేకుండా పోయిందని, తమ గ్రామంలో నెలకొన్న నీటి సమస్య పరిష్కరించాలని మహిళలు వేడుకున్నారు. గ్రామానికి పంచాయతీ అధికారులు ఒక్క సారి కూడా రాలేదని, గ్రామాన్ని పట్టించుకోవడం లేదని. గ్రామంలో పంచాయతీ పరిధిలో చేయాల్సిన పనులు ఏమీ చేయడం లేదని పలువురు గ్రామస్తులు తెలిపారు. ఈ మేరకు కార్యదర్శి ఉదయ్ వివరణ కోరగా నిన్ననే రిపేర్ అతనికి ఫోన్ చేస్తే నాలుగు రోజుల తర్వాత వస్తా అని చెప్పడం జరిగిందన్నారు. మిషన్ భగీరథ, చేతి పంపు ద్వారా నీళ్లు అందుతున్నాయన్నారు. గ్రామంలో నీటి సమస్య తీవ్రంగా ఉందని, ఉన్నతాధికారులు గ్రామంలో పర్యటించి, సమస్యలు తెలుసుకొని, గ్రామంలో నెలకొన్న నీటి సమస్యలు పరిష్కరించాలని మహిళలు కోరారు.



# సీజనల్ వ్యాధులపై జాగ్రత్త చర్యలు చేపట్టాలి

- కోటపల్లి మండలాన్ని ఆకస్మికంగా తనిఖీ
- ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన..
- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
- పిల్లలంతా బడిలో ఉండేలా చూడాలి..
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**కోటపల్లి, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నియంత్రించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం కోటపల్లి మండల కేంద్రంలోని పీహెచ్సీని ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డితో కలిసి సందర్శించారు. మందుల నిల్వలు, వార్డులు, పరిసరాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ రోగులకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని, ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, సిబ్బంది విధుల పట్ల సమయపాలన పాటించాలన్నారు.

**ఇందిరమ్మ ఇండ్ల పరిశీలన..**
మండలంలోని బొప్పారం గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను కలెక్టర్ కుమార్ దీపక్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధి పొందిన వారు ఇండ్ల నిర్మాణాలు త్వరగా చేపట్టాలని, నిబంధనల ప్రకారం 600 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు. గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి ప్రహరీ గోడ నిర్మాణానికి అవసరమైన అంచనా ప్రతిపాదనలను సిద్ధం చేసి అందించాలని తెలిపారు.

**పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి...**
గ్రామంలో పర్యటించి పారిశుద్ధ్యం, తాగునీరు అంశాలను పరిశీలించి అంతర్గత రహదారులు, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత శుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి ఇంటికి శుద్ధమైన త్రాగునీటిని సరఫరా చేయాలని, వర్షాకాలంలో అంటు వ్యాధులు ప్రబలకుండా త్రాగు నీటిని కాచి చల్లార్చి వడపోసి త్రాగే విధంగా ప్రజలకు వివరించాలని తెలిపారు. గ్రామంలో ఇంటింటిని సందర్శించి జ్వర పీడితులను గుర్తించి తగు వైద్య సేవలు అందించాలని తెలిపారు. సర్వాయిపేట గ్రామంలో కలెక్టర్ పర్యటించి పారిశుద్ధ్యం, త్రాగునీటి సరఫరా వ్యవస్థను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని మండల తహసిల్దార్ రాఘవేంద్రతో కలిసి సందర్శించి వంటశాల, తరగతి గదులు, విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యత, మూత్రశాలలు, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, ఆహారం తయారీకి తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసరాలు వినియోగించాలని తెలిపారు. 6, 7 తరగతుల విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టు బోధించి పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు తెలుసుకున్నారు. వెనకబడిన విద్యార్థులను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి సారించాలని, పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచాలన్నారు.

**పిల్లలంతా బడిలో ఉండేలా చూడాలి..**
బడి బయట పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి తిరిగి పాఠశాలకు వచ్చేలా వారి తల్లిదండ్రులకు విద్య ఆవశ్యకతను వివరించి తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ కోరారు. తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. భూభారతి రెవెన్యూ సదస్సులో అందిన దరఖాస్తులను త్వరగా పరిశీలించి పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వివిధ ధృవపత్రాల కొరకు అందిన దరఖాస్తులను నిబంధనలకు లోబడి పరిశీలించి నిర్ణీత గడువులోగా జారీ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, అధికారులు, ఉద్యోగులు విధుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలన్నారు.



# 'పోడు' హక్కుల కోసం దిందా గ్రామస్తుల పాదయాత్ర

**తాండూర్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
పోడు భూములపై హక్కులు కల్పించాలని డిమాండ్ చేస్తూ కొమురంభీం జిల్లా చింతలమానెపల్లి మండలంలోని దిందా గ్రామస్తులు 40 మంది చేపట్టిన పాదయాత్ర శనివారం రాత్రి తాండూర్‌కు చేరుకుని స్థానిక శ్రీరామ జిన్నింగ్ మిల్లులో బసచేశారు. తిరిగి శుక్రవారం ఉదయం తాండూర్ నుంచి పాదయాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ శివారులో ఉన్న భూముల్లో దశాబ్దాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. ఆటవీశాఖ అధికారులు వేధింపులకు గురిచేస్తూ కంచెలు వేస్తూ భూములను లాక్కుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ఆవేదనను రాజధానిలో తెలియజేసేందుకు పోడు భూముల సాధన ర్యాలీ పేరుతో హైదరాబాద్ లోని ప్రజాభవన్‌కు పాదయాత్రగా బయలుదేరామన్నారు. తమ సమస్యకు పరిష్కారం లభించేంత వరకు పోరాడుతామన్నారు. దిందా నుంచి హైదరాబాద్ వరకు సుమారు 400 కి. మీ. దూరం ఉండటంతో వారం రోజులపాటు పాదయాత్ర కొనసాగనుంది. పోడు భూముల రక్షణకు తమదైన పోరుచేయాలన్న సంకల్పంతో రైతులు పాదయాత్ర చేస్తుండగా పలువురు మద్దతు తెలిపారు. సంబంధిత అధికారులు, ప్రభుత్వం స్పందించి తక్షణమే భూవివాదాలకు పరిష్కారం చూపించాలని కోరుతున్నారు.





### రాజ్ గోండ్ సేవా సమితి బోథ్

## డివిజన్ అధ్యక్షుడిగా విశ్వేశ్వరరావు

**బోథ్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
రాజ్ గోండ్ సేవా సమితి బోథ్ డివిజన్ అధ్యక్షులుగా దుర్వ విశ్వేశ్వర్ రావ్ నియమితులయ్యారు. అలాగే జిల్లా ఉపాధ్యక్షులుగా ఉయిక లక్ష్మణ్ లను రాష్ట్ర అధ్యక్షులు సోయం బాపూరావు అధ్యక్షతన జరిగిన స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో నియమించారు. ఆదివాసీల అభివృద్ధి సమస్యల పరిష్కారానికి నూతన నాయకులు కృషి చేయాలనిరాష్ట్ర అధ్యక్షుడు సోయం బాపూరావు అన్నారు. తనకు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి రాజ్ గోండ్ సేవాసమితి అభివృద్ధికి కృషి చేస్తానని విశ్వేశ్వరరావు తెలిపారు. కార్యక్రమంలో రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షుడు శంకర్ ఉన్నారు.

### సింగరేణి కార్మికులకు

# 35% వాస్తవ లాభాలు

### యూనియన్ నాయకుల డిమాండ్

**మంచిర్యాల, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్, సిఐటియు ఆధ్వర్యంలో, 2024–25 సంవత్సరానికి వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించి, 35% బోనస్ ఇవ్వాలని కోరుతూ నస్పూర్‌లో కార్మికుల సంతకాల సేకరణ శుక్రవారం జరిగింది. కార్మికుల ప్రయోజనాలను కాపాడేందుకు యూనియన్ కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శ్రీనివాస్, శ్రీనివాస్, రమేష్, రాజిరెడ్డి, వెంకటేష్ పాల్గొన్నారు.



# అక్రమ భూమి పట్టాను రద్దు చేయాలి

### మాల గురిజాల బాధితుల డిమాండ్

**బెల్లంపల్లి, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి మండలంలోని మాల గురిజాల గ్రామంలో పట్టేదారును మోసం చేసి 3 గుంటల భూమికి బదులు 13 గుంటల భూమిని గ్రామానికి చెందిన కామెర నారాయణ అక్రమంగా పట్టా చేయించుకున్నారని గ్రామానికి చెందిన భూమి బాధితులు ఏ గోలపు గణేష్, ఏ గోలపు రేణుక, కలాలి యశోద, దుర్గం అంకులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం బెల్లంపల్లి ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. 162 సర్వే నంబర్లో గోమాస పోషం 1998లో మూడు గుంటల భూమి కామెర నారాయణకు అమ్మినట్లు వారు తెలిపారు. ఈ భూమిని ఆనుకొని ఉన్న 10 గుంటల వరకు అక్రమంగా పట్టా చేసుకొని దౌర్జన్యానికి దిగుతున్నాడని బాధితులు వాపోయారు. రెవెన్యూ అధికారులు తమ భూమిని గుర్తించి కామెర నారాయణ అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్న భూమి పట్టాను రద్దు చేయాలని వారు వేడుకున్నారు. బాధితులకు అండగా నిలుస్తున్న నేతకాని మహా జిల్లా అధ్యక్షులు గోమాస శ్రీకాంత్ పై స్థానికులైన నేతకాని సంఘం నాయకులు బురద జల్లుతున్నారని నేతకాని మహార్ జిల్లా అధికార ప్రతినిధి తాళ్లపల్లి రాజలింగు అన్నారు. బాధితుల పక్షాన కాకుండా స్వార్థపరుల పక్షాన కొమ్ముకాస్తున్న నేతకాని నాయకులకు ప్రజలు బుద్ధి చెప్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో రమేష్, రమాదేవి, కలాలి రామయ్య, గోమాస తిరుపతి, దొంగ్రి లక్ష్మణ్, డొంగ్రి గోపాల్, గోమాస అశోక్, దుగుట విలాస్, గోమాస ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.




# సేంద్రియ సాగుపై అవగాహన

**బోథ్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
బోథ్ మండలంలోని గేర్జం గ్రామంలో బెటర్ కాటన్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సేంద్రియ వ్యవసాయ పద్ధతులపై రైతులకు శుక్రవారం అవగాహన కల్పించారు. రసాయన ఎరువులు, పురుగుమందులు వాడకుండా సహజ పద్ధతుల్లో పంటలు పండించడం ద్వారా ఖర్చు తగ్గించుకోవచ్చని ప్రాజెక్ట్ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వప్న, మోతీరామ్, రాజు, పృథ్వీరాజ్ పాల్గొన్నారు.



# నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

- అంగన్వాడీలు, ప్రభుత్వ పాఠశాలు, కళాశాలలో
- పిల్లలందరికీ ఆల్బెండజోల్ మాత్రలు అందించాలి
- నిర్మల్ జిల్లా అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్

**నిర్మల్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ నెల 11వ తేదీన జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఆ రోజు నుండి 18 వ తేదీ వరకు నులిపురుగుల నిర్మూలన కొరకు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంగన్వాడీలు మొదలుకొని, ప్రభుత్వ పాఠశాలను కళాశాలలో 1 నుంచి 19 సంవత్సరాల వయసు గల పిల్లలందరికీ నులిపురుగుల నివారణ మాత్రలు అందించాలన్నారు. అధికారులంతా సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. జిల్లాలో 1,91,998 మందికి ఈ మాత్రలను అందించబోతున్న అంటూ తెలిపారు. ఏదైనా కారణాల వల్ల 11వ తేదీన ఆల్బెండజోళ్ళు మాత్రలు తీసుకొని వారికి 18వ తేదీన మాప్ అప్ డే సందర్భంగా మాత్రలు అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి రాజేందర్, కార్యక్రమ నిర్వహణ అధికారి నైయానా రెడ్డి, వైద్యశాఖ అధికారులు సౌమ్య, అధికారులు, పాల్గొన్నారు.






## దీక్షకు మద్దతు తెలిపిన చికెన్ సెంటర్ అసోసియేషన్ సభ్యులు

**జన్నారం, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
భారీ వాహనాల రాకపోకలకు అనుమతి ఇవ్వాలని జన్నారం చికెన్ సెంటర్ అసోసియేషన్ నాయకులు జనార్ధన్ డిమాండ్ చేశారు. భారీ వాహనాల కోసం జన్నారంలో దీక్ష చేస్తున్న భూమాచారి, బద్రీ నాయక్ను కలిసి శుక్రవారం మద్దతు తెలిపారు. వారు మాట్లాడుతూ.. అటవీ ఆంక్షలతో అభివృద్ధి పూర్తిగా ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. జన్నారం మండల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నా రు. కార్యక్రమంలో చికెన్ సెంటర్ అసోసియేషన్ సభ్యులు రాజు, షేక్ ఇమ్రాన్, నాగిశెట్టి రవి, యండి రఫిక్, నగరు మహేందర్, ఎస్ డి ముజాఫర్, శివాని విక్రమ్ ఎంపిటిసి, వాసాల నరేష్, ఎనగందుల సన్ని, యండి ఫెరోజ్, షేక్ తాజ్ బాబ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ఔన్నత్యాన్ని చాటండి

**గుడిహత్నూర్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
దేశ ఔన్నత్యాన్ని చాటేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు పతంగే బ్రహ్మానంద్ సూచించారు. శుక్రవారం గుడిహత్నూర్ బీజేపీ కార్యాలయంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మేరా భారత్ మహాన్' సంకల్పంతో చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ మండల అధ్యక్షుడు కేంద్రే శివ అన్నారు.



# శ్యాం నాయక్ ఎమ్మెల్యేకు క్షమాపణ చెప్పాలి

**నార్నూర్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయం చేయడం మానుకోవాలని నార్నూర్ సహకార సంఘం చైర్మన్ ఆడే సురేష్ అన్నారు. శుక్రవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని గాంధీ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, ఆదివాసీ సంఘాల నాయకులు, లంబాడ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆసిఫాబాద్ జిల్లాలో కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే కోవలక్ష్మి విషయంలో ప్రొటోకాల్ పాటించకపోవడ సమంజసం కాదన్నారు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా ప్రొటోకాల్ పాటించాల్సిందేనని స్పష్టం చేశారు. ఆదివాసీ ఎమ్మెల్యే మహిళ అని గౌరవించకుండా కార్యక్రమంలో అవమానించడంపై మండిపడ్డారు. లంబాడీలు, ఆదివాసులు కలిసికట్టుగా ఉంటున్న తరుణంలో రాజకీయ కోసం కులాల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. అజ్మీరా శ్యాం నాయక్ ఎమ్మెల్యే కోవా లక్ష్మికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇంద్రవెల్లి మార్కెట్ కమిటీ వైస్ మాజీ చైర్మన్ తోడసం నాగోరావు, మండల అధ్యక్షుడు హనుమంతరావు, సర్పంచుల సంఘం మాజీమండల అధ్యక్షుడు ఉర్వేత రూప్ దేవ్, ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఖాసిం, మాజీ సర్పంచులు రాథోడ్ విష్ణు, కనక ప్రభాకర్, ఆడ శ్రీరామ్, నాయకులు రాథోడ్ సుభాష్, దయానంద్, ఫిరోజ్ ఖాన్, మెస్రం మానిక్ రావు, రాథోడ్ దేవ్ కాబాయి తదితరులున్నారు.



# పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ

## మంచిర్యాల జిల్లా అనపు కలెక్టర్ చంద్రయ్య

**మందమర్రి, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
పర్యావరణ పరిరక్షణతోనే మానవాళి మనుగడ ఆధారపడి ఉందని, దీనిని దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ చంద్రయ్య కోరారు. మండలంలోని వెంకటాపూర్ గ్రామపంచాయతీలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటి ఆయన మాట్లాడారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు తమ ఇంటి ఆవరణలో రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించి వాతావరణం కాలుష్యం కాకుండా కాపాడాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ చర్యలు మెరుగు పరచాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఇంటి పరిసరాలలో వర్షం నీరు, మురుగు నీరు నిలువ లేకుండా చూడాలని గ్రామస్థులకు సూచించారు. అనంతరం గ్రామంలోని వర్మి కంపోస్ట్ షెడ్డు, నర్సరీని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో సేకరించిన తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి డంపింగ్ యార్డ్ కు తరలించి వర్మీ కంపోస్టు ఎరువుల తయారీ చేయడాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. నర్సరీని సందర్శించి నర్సరీలలో మొక్కల పెంపకం తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా వర్మి కంపోస్ట్ ఎరువులను తయారు చేస్తూ, పారిశుద్ధం మెరుగు పరిచి మొక్కల పెంపకానికి కృషి చేస్తున పంచాయతీ కార్యదర్శిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో జిల్లా డిఆర్డిఓ ఎస్ కిషన్, ఎంపీడీవో ఎన్ రాజేశ్వర్, ఏపీవో రజియా సుల్తానా, ఏపిఎం చంద్రశేఖర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి కొండ్రు ప్రశాంత్, ఈసి మధు, సిసి చారి, ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం జిల్లా గౌరవఅధ్యక్షులు ఈద లింగయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.






# వైభవంగా వరలక్ష్మీ వ్రతం

**బెల్లంపల్లి, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీ వ్రతాన్ని పాఠశాల కార్యదర్శి బాలా సంతోష్, మంచిర్యాల విభాగ్ అకాడమిక్ ఇన్చార్జి పూదరి సత్యనారాయణల ఆధ్వర్యంలో మాతృభారతి సభ్యులు వైభవంగా నిర్వహించారు. వరలక్ష్మీ వ్రతం చేయడం వల్ల కలిగే ఫలితాలను అర్చకులు శ్రీరామ్ బట్ల శివకృష్ణ వివరించారు. పూజా కార్యక్రమంలో 30 మంది మహిళలు పాల్గొని వాయినాలు సమర్పించారు. సామూహిక వరలక్ష్మి వ్రతంలో మాతృభారతి సభ్యులు సుష్మా లాహొటి, అనిత యాదవ్, సలహా సమితి సభ్యులు నల్మా సంతోష్, నంది సంతోష్, ముత్య వెంకటేష్, ప్రధానాచార్యులు, విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణంలో మొదటి శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు వరలక్ష్మీ వ్రతాలను అత్యంత వైభవంగా జరుపుకున్నారు. ప్రతి ఇంట్లో అమ్మవారి ప్రతిమలను అత్యంత సుందరంగా ముస్తాబు చేశారు. అత్యంత పవిత్రమైన అమ్మవారికి పూలు, మట్టి గాజులు, వెండి మెట్టెలు, బంగారు ఆభరణాలను తొడిగి దేదీప్యమానంగా అలంకరించారు. పాలు, బెల్లం, పళ్ళు, నేతితో కూడిన నైవేద్యాలతో పాటు, పట్టు వస్త్రాలను సమర్పించి నిండుగా మొక్కులను తీర్చుకున్నారు. ఇళ్లల్లో ప్రత్యేక పూజల అనంతరం మహిళలు తమలపాకులు, పళ్ళను ఒకరికొకరు వాయినంగా ఇచ్చుకున్నారు. అమ్మవారికి నైవేద్యంగా సమర్పించిన శనిగలు, బెల్లం, పళ్ళు, పులిహోర, పాయసాలను తీర్థప్రసాదాలుగా స్వీకరించారు. అష్టైశ్వర్యాలు సిద్ధించాలంటూ వరలక్ష్మి పూజలో పాల్గొన్న మహిళలు అమ్మవారిని ప్రణమిల్లారు.



# అమృత్ 2.0 ద్వారా తాగునీటిని అందించేందుకు చర్యలు తీసుకోవాలి

## మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
అమృత్ 2.0 పథకంలో నీటి ట్యాంకు నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేసి త్రాగునీటిని అందించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న అమృత్ 2.0 నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ భగీరథ పథకంలో ప్రతి ఇంటికి నల్లా కనెక్షన్ ద్వారా త్రాగునీటిని అందించడం జరుగుతుందని, ఈ క్రమంలో ప్రజలకు ఎలాంటి నీటి సమస్య లేకుండా అమృత్ 2.0 పథకం ద్వారా త్రాగునీటిని అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. ఈ పథకం లో భాగంగా చేపట్టిన నీటి ట్యాంక్ నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# పండుగ సాయన్న జయంతి

**మంచిర్యాల, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల పట్టణంలో తెలంగాణ బీసీ ముద్దుబిడ్డ, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడిన పండుగ సాయన్న జయంతి వేడుకలను జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా, పండుగ సాయన్న జయంతి, వర్ధంతిని తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని, ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చాలని, హైదరాబాద్ ట్యాంక్ బండ్‌పై విగ్రహం ఏర్పాటు చేయాలని సంఘం జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు.


బాబసాగర్ నాయకపుగూడ వాగు (ఫైల్)


ఉప్పొంగిన దిందా వాగు (ఫైల్)

# వంతెనలు నిర్మించరు.. కష్టాలు తీర్చరు..!

■ వానకాలమంటే వణుకే ■ మారుమూల గ్రామాలకు మెరుగుపడని రవాణా వ్యవస్థ
■ ఏజెన్సీ ప్రాంతాల్లో అత్యవసర సేవలకు అంతరాయం ■ రోడ్లు, వంతెనలు లేక దశాబ్దాలుగా అష్టకష్టాలు
■ చిన్నపాటి వర్షాలకే వాగులు ఉప్పొంగి రాకపోకలు బంద్ ■ బాహ్య ప్రపంచంతో సంబంధాలు కట్


శివపల్లి వాగు

**చింతలమానేపల్లి, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
వర్షాకాలం వస్తుందంటే చాలు ఏజెన్సీ ప్రాంత ప్రజలకు సరైన రవాణా సదుపాయం లేక అత్యవసర వైద్యం అందని పరిస్థితి ఏర్పడుతుంది. ఏజెన్సీ గ్రామాల వైపు ఉన్న ప్రజలు మండల కేంద్రం, జిల్లా కేంద్రాలకు చేరుకోవాలంటే సాహస యాత్ర చేయవలసి వస్తుంది. వాగులు, వంకలు ఉప్పొంగి బాహ్య ప్రపంచంతో రోజుల తరబడి సంబంధాలు తెగిపోతాయని వారి భయం ఒక్కసారి భారీ వాన పడిందా ఇక దిన దిన గండమే. దీంతో ఆయా గ్రామాల ప్రజలు వానలు వద్దు దేవుడా అని కోరుకుంటున్నారు.

మండలంలో దశాబ్దాలుగా గ్రామాలు వంతెనలు లేక ఇబ్బందులు పడుతున్నాయి. వరదల సమయంలో లో లెవల్ వంతెనల వద్ద వాగులు దాటుతూ పలువురు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందిస్తేనే మండలంలోని దిందా, శివపల్లి, నాయకపుగూడ గ్రామాల ప్రజల రవాణా కష్టాలకు శాశ్వత పరిష్కారం లభించనుంది. దింద వాగుపై వంతెనను నిర్మించేందుకు నిధులు మంజూరైన అటవీశాఖ అనుమతులు లేక వాగుపై వంతెన నిర్మాణం శిలాఫలకానికే పరిమితమైంది. బాబాసాగర్ నాయకపుగూడ మధ్యనున్న వాగుపై ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధుల నుంచి రూ.3 కోట్లతో వంతెన నిర్మాణం చేపడుతుండగా నేటికీ పనులు పూర్తి చేయలేదు. దీంతో నాయకపుగూడ ప్రజలకు కష్టాలు తప్పడం లేదు. గూడెం గ్రామపంచాయతీ పరిధిలోని శివపల్లి గ్రామానికి ఇప్పటివరకు రోడ్డు సౌకర్యం లేదు. దారి మధ్యలోనే వాగుపై వంతెన లేక కాలం వచ్చిందంటే వారి బాధలు అన్నీ ఇన్ని కావు. వాగులు దాటాలంటే సాహసం చెయ్యాల్సిందే. వానాకాలంలో వాగులు దాటాలంటే సాహసం చెయ్యాల్సిందే మండలంలోని దిందా, శివపల్లి వాగులు దాటేందుకు పలువురు ప్రయత్నించి కొట్టుకుపోయి మృతి చెందారు 2015 సంవత్సరంలో ఎంబీఏ విద్యార్థి దాటేందుకు ప్రయత్నించి మునిగిపోయి మృతి చెందాడు. గత ఏడాది శివపల్లి గ్రామానికి చెందిన వ్యక్తి పంట పొలానికి వెళ్లి వస్తూ వాగు ప్రవాహానికి కొట్టుకపోయి మృతి చెందాడు. పోయిన సంవత్సరం బాబాసాగర్ నాయకపు కూడా వాగును దాటేందుకు ప్రయత్నించి ఓ వ్యక్తి ప్రవాహ వేగానికి కొట్టుకపోయి పిల్లర్ ఊచలు పట్టుకొని ప్రాణాలు దక్కించుకున్నాడు. ఈ వాగులు ఎప్పుడు ఉప్పొంగిన రోజుల తరబడి రాకపోకలు నిలిచిపోతున్నాయి వంతెనలు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు. అటవీ అనుమతులే అడ్డంకిదిందా వాగుపై వంతెన నిర్మాణానికి నిర్మాణానికి అటవీ అనుమతులే ప్రధాన అడ్డంకిగా నిలిచాయి. ఈ వాగుపై వంతెన నిర్మాణం కోసం రూ.3 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయగా, అటవీ అనుమతులు లేక వంతెన నిర్మాణం ఆగిపోయింది. శివపల్లి గ్రామానికి వెళ్లే మట్టి రోడ్డు వర్షాకాలం బురదమయం కావడంతో పాటు దారి మధ్యలో ఉన్న వాగు వర్షాకాలం తరచూ పొంగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుంటారు. వర్షాలు పడితే ఈ మార్గంలో ఉన్న వాగులు ఉప్పొంగితే రాకపోకలు పూర్తిగా నిలిచిపోయి ఎక్కడివారక్కడే ఉండాల్సి వస్తోంది. వాగుల పైన వంతెనలో నిర్మాణం పూర్తయితే ఈ మార్గంలో ఉన్న ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుంది.

### వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలి..



బాబాసాగర్ నాయకపుగూడల మధ్య వాగుపై రూ.3 కోట్లతో వంతెన నిర్మాణం చేపడుతున్నారు. 2019 నుంచి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. వర్షాకాలం వచ్చిందంటే రోజుల తరబడి ఇళ్లకే పరిమితం కావాల్సివస్తుంది. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలి.

*-కత్తెర్ల భీమేష్, నాయకపుగూడ*

### వాగు ఉప్పొంగితే అంతే..



మా ఊరికి రోడ్డు సౌకర్యం, వాగు పై వంతెన లేకపోవడంతో చాలా ఇబ్బందులు పడుతున్నాము. మా ఊరు గూడెం గ్రామ పంచాయతీకి రెండు కిలోమీటర్ల దూరంలో ఉంటుంది. ఏ అవసరం వచ్చిన గ్రామానికి వెళ్లాలి. చిన్నపాటి వర్షం పడినా వాగు ఉప్పొంగుతుంది. నీళ్లు పారినన్ని రోజులు ఎటు వెళ్లలేని పరిస్థితి. అత్యవసర పరిస్థితులలో దేవుడు పైనే భారం. అధికారులు కల్పించుకొని మా ఊరి రోడ్డు, వంతెన ను తొందరగా పూర్తి చేయాలి. అప్పుడే మా కష్టాలు తీరుతయి.

*-గేడం భాస్కర్, శివపల్లి గ్రామం*

### అనుమతులు తొందరగా తేవాలి



మా ఊరికి వంతెన నిర్మించేందుకు ఎప్పుడో నిధులు మంజూరైనయి. అటవీశాఖ అనుమతులు లేక పనులు చేస్తలేరని అధికారులు అంటున్నారు. వాగు ఉప్పొంగితే రోజుల తరబడి ఎక్కడి జనాలు అక్కడే ఉండాల్సి వస్తుంది. దీంతో ఇబ్బంది అవుతుంది. వాగుపైన వంతెన లేకపోవడంతో మా గ్రామానికి అత్యవసర పరిస్థితులలో 108 అంబులెన్స్ కూడా రాని పరిస్థితి ఉంది. ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని తొందరగా పనులు పూర్తి చేయాలి.

-ఆయిల్ల చిన్నక్క, దిందా గ్రామం




## విద్యార్థులకు బ్యాంకు ఖాతాలు తెరిచిన అధికారులు

**నిర్మల్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
బాలశక్తి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులందరికీ బ్యాంకు ఖాతాలు ఉండాలన్న ఉద్దేశంతో, అధికారులు బ్యాంకు ఖాతాలు తెరుస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సోన్ మండలం లెఫ్ట్ పోచంపాడ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ పాఠశాల, జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ రామ్ గోపాల్ ఆధ్వర్యంలో 350 బ్యాంకు ఖాతాలు తెరిచి, విద్యార్థినులకు అందివ్వడం జరిగింది. ఇదివరకే సారంగాపూర్ మండలంలో ఎస్బిఐ, టిజిబి బ్యాంకుల సహకారంతో 500 ఖాతాలు తెరిపించినట్లు చెప్పారు.

## నాణ్యమైన భోజనం అందించాలి

**ముథోల్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రమైన ముథోల్‌లోని ప్రభుత్వ బాలికల మైనార్టీ కలశాలను శుక్రవారం మండల ప్రత్యేక అధికారి సుదర్శన్, ఎంపిడివో శివకుమార్ లు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వంటశాల, స్టాక్ రూము, భోనం, పాఠశాల పరిసరాలను పరిశీలించి వివరాలను సంబంధిత ప్రిన్సిపాల్‌ను విద్యార్థులకు అడిగి తెలుసుకున్నారు, అలాగే నయబాధిలోని అంగన్వాడి సెంటర్‌ను పరిశీలించి పలు సలహా సూచనల ను ఇచ్చారు. గ్రామంలోని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. లబ్ధిదా రులకు సూచనలు ఇచ్చారు. అలాగే పారిశుద్యం పనులను పరిశీలించారు. వర్షాకాలం దృష్ట్యా పారిశుద్ధంపై ప్రత్యేక శ్రద్దవహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవో అన్వర్ తదితరులున్నారు.



## వానొస్తే.. తిప్పలే!

**ముథోల్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు మండలంలోని చింతకుంట, చింతకుంట తండా, ఆష్ట, కౌట తదితర గ్రామాల్లో ఆర్అండ్‌బి, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో కొనసాగుతున్న రోడ్లు చినుకు పడితే చిత్తడిగా మారాయి. స్వాతంత్రం వచ్చి దశాబ్దాలుగా మారిన ఈ గ్రామాల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా మారింది. ఈ గ్రామాల నుంచి ముథోల్, బాసర్, లోకేశ్వరం మండలాలకు వెళ్లాలంటే ఈ రోడ్లపై ప్రయాణించవలసి వస్తుంది. ఈ గ్రామాలలో రోడ్లు అద్వానంగా మారడంతో విద్యార్థులు విద్యను అభ్యసించడానికి పాఠశాలలకు వెళ్ళలేక పోతున్నారు. ఈ రోడ్డుపై ఆటోలు ద్విచక్ర వాహనాలు సైతం నడవలేని దుస్థితి నెలకొంది. మరొకవైపు రోడ్ల మరమ్మతు లేకపోవడంతో తరచూ ప్రమాదాలు చోటు చేసుకుంటు న్నాయి. ఇప్పటికైనా పాలకులు అధికారులు పట్టించుకోని గ్రామీణ ప్రాంతా రోడ్లను మరమ్మతు చేయాలని స్థానికులు కోరుతున్నారు.






## గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యలో రాణించాలి

### విద్యార్థికి ల్యాప్ ట్యాప్ అందజేసిన ఐటీడీఏ పీఓ ఖుష్బూ గుప్తా

**ఉట్నూర్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
గిరిజన విద్యార్థికి ల్యాప్ టాప్ పంపిణీ చేయడం జరిగిందని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా తెలిపారు. శుక్రవారం ప్రాజెక్టు అధికారి ఛాంబర్‌లో ఉన్నత విద్య కోర్సులలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన గిరిజన విద్యార్థి కి ప్రోత్సాహకంగా ల్యాప్ టాప్ అందించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ గిరిజన విద్యార్థులు ఉన్నత విద్యలో తమ ప్రతిభ కనబరిచి ఆదర్శంగా నిలవాలని సూచించారు,జైనూర్ మండలం శివనూర్ గ్రామానికి చెందిన రాథోడ్ పవన్ జె ఈ ఈ మెయిన్స్ చదువుల కొరకు వారి తల్లిదండ్రుల సమక్షంలో పై చదువుల నిమిత్తం ల్యాప్ టాప్‌లను అందించడం జరిగిందని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను ఎంచుకొని పట్టుదలతో సాధించాలని ఆకాంక్షించారు.



# ఘనంగా వరలక్ష్మీ వ్రతం

**ఆసిఫాబాద్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

శ్రావణ శుక్రావారాన్ని పురస్కరించుకుని జిల్లా వ్యాప్తంగా మహిళలు వైభవంగా వరలక్ష్మీ వ్రతాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఆలయాల్లో అమ్మవారలను పూలతో విశేషంగా అలంకరించారు. మహిళలు సామూహిక వ్రతాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఒకరికొకరు వాయినాలు అందజేశారు. వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో వాసవి మాతకు చీర సారె కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీసరస్వతి శిశు మందిర్ పాఠశాలలో సామూహిక వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. కాగజ్‌నగర్ పట్టణంలో శుక్రవారం వరలక్ష్మి వ్రతం సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయా పాఠశాలల్లో వరలక్ష్మి వ్రతాలను చేపట్టారు. స్థానిక శిశు మందిర్ పాఠశాలలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, నాగరాణి తదితరలు పాల్గొన్నారు. కెరమెరి మండల కేంద్రంతో పాటు గ్రామాల్లో వరలక్ష్మీ వ్రతం పర్వది నాన్ని మహిళలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. తమ ఇళ్లను ప్రత్యేకంగా అలరించుకొని లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు చేశారు.

## ఆలయాల్లో ఘనంగా వరలక్ష్మీ పూజలు

**మందమర్రి :** పట్టణంలోని బురదగూడెం త్రిశక్తి అష్టలక్ష్మి, కామాఖ్య దేవి, మహంకాళి దేవాలయంలో కుంకుమార్చన, సామూహిక వరలక్ష్మీ వ్రతాలను మహిళలు అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం వరలక్ష్మీ వ్రతం పురస్కరించుకొని ఆలయంలో మహిళా భక్తులు సామూహిక వరలక్ష్మి వ్రతాలు ఆచరించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి సతీష్ భవాని మాట్లాడుతూ, లక్ష్మీ కటాక్షం, సౌభాగ్యం కోసం మహిళా భక్తులచే సామూహిక వరలక్ష్మి వ్రతాలను ఆచరించడం జరిగిందన్నారు. శ్రావణమాసం పురస్కరించుకొని నెలరోజుల పాటు ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు అమ్మవారి సేవలో తరించాలని ఆయన కోరారు.

## దుర్గా భవాని ఆలయంలో...

పట్టణం లోని కెకె-1 సిఎస్పి దుర్గభవాని దేవాలయంలో వరలక్ష్మీ వ్రతం పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం లక్ష్మీదేవికి ప్రీతికరమైన శుక్రవారం రోజును పురస్క రించుకొని ఆలయంలో మహిళా భక్తులతో వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి నర్సింగ్ భవాని మాట్లాడుతూ, పవిత్ర శ్రావణమాసంలో శుక్రవారం అమ్మవారికి ఇష్టమైన రోజు కాబట్టి వ్రతాలు పూజలు నిర్వహించిన భక్తులకు కోరిన కోర్కెలు సిద్ధిస్తాయని తెలిపారు. భక్తి శ్రద్ధలతో అమ్మవారికి గాజులు, పసుపు, కుంకుమ, చీరెలను సమర్పించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



### ఆటో డ్రైవర్లు రోడ్డు భద్రతా

# నియమాలు పాటించాలి



## బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్

**బెల్లంపల్లి, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలను పాటించాలని బెల్లంపల్లి ఏసిపి ఏ. రవికుమార్ అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా వద్ద ఆటో డ్రైవర్లకు రోడ్డు భద్రత నియమాలపై బెల్లంపల్లి వన్ టౌన్ సీఐ శ్రీనివాసరావు అవగాహన కల్పించారు. డ్రైవర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించి ఆటోలు నడపవద్దని కోరారు. ప్రయాణికుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ఆటోలను నడపాలని సూచించారు. పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని కోరారు. ప్రతి ఆటోడ్రైవర్ సరైన ధ్రువీకరణ పత్రాలను కలిగి ఉండాలన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే పోలీసుల దృష్టికి తీసుకురావాలని ఏసిపి రవికుమార్ సూచించారు.

### ధర్మ జాగరణ సమితి

# ఆధ్వర్యంలో రక్షాబంధన్

**మందమర్రి, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

ధర్మ జాగరణ సమితి ఆధ్వర్యంలో రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంగడి బజార్ శివకేశవ ఆలయంలో శుక్రవారం రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని ముందస్తుగా రక్షాబంధన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ సభ్యులు మాట్లాడుతూ అన్నా చెల్లెలు అక్క తమ్ముళ్లు ప్రేమానురాగాలతో జరుపుకునే పండగ రక్షాబంధన్ అని అన్నారు. సోదర భావాన్ని పెంపొందించే రక్షాబంధన్ వేడుకలలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని వారు కోరారు. అనంతరం ఇంటింటికి రక్షాబంధన్ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ధర్మజాగరణ ప్రముఖ పైడిమల్ల అరుణ్ కుమార్, సభ్యులు రామటెంకి దుర్గ రాజు, బొద్దున ఓం ప్రకాష్, అడ్డూరి సాంబ మూర్తి, అనవేణి శంకర్, పోగుల రమేష్, ఐలయ్యలు తదితరులు పాల్గొన్నారు.





### పోడు రైతుల పాదయాత్రకు..

# ఆందోళనకు బీజేపీ మద్దతు

### రైతులకు భోజన వసతి ఏర్పాటు చేసిన బీజేవైఎం రాష్ట్ర నాయకులు దార రవి సాగర్

**మందమర్రి, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా చింతల మానేపల్లి మండలం దిందా గ్రామానికి చెందిన 50 మంది పోడు రైతులు తమ పోడు భూముల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన ఆందోళనలకు బీజేపీ సంపూర్ణ మద్దతు ఇచ్చి పోడు భూముల సమస్య పరిష్కారం అయ్యేవరకు వారికి అండగా నిలుస్తుందని బీజేవైఎం రాష్ట్ర నాయకులు దార రవి సాగర్ స్పష్టం చేశారు. పోడుభూముల సమస్యను పరిష్కరించాలని కోరుతూ రైతులు చేపట్టిన పాదయాత్ర శుక్రవారం మండలానికి చేరుకోగా పాదయాత్రకు స్వాగతం పలికి వారికి సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ, ఎన్నో ఎండ్లుగా పోడు భూములను సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తుండగా అటవీ శాఖ అధికారులు తమని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇదే విషయం ప్రజా భవన్ లో సీఎం రేవంత్ రెడ్డిని కలిసి తాడో పేడో తేల్చుకునేందుకు పాదయాత్ర చేపట్టామని, సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేస్తామని పోడు రైతులు స్పష్టం చేశారు. పాదయాత్ర చేపట్టిన రైతులకు బీజేపీ నాయకులు అందుగుల శ్రీనివాస్ సహకారంతో భోజనం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో బీజేపీ చెన్నూర్ అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేష్ పాల్గొన్నారు.

### 11న జిల్లాకు షెడ్యూల్డ్ కులాల

# జాతీయ కమిషన్ సభ్యులు

### కుమ్రంభీం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**ఆసిఫాబాద్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

ఈ నెల 11వ తేదీన జిల్లాకు షెడ్యూల్డ్ కులముల జాతీయ కమిషన్ సభ్యుడు వడ్డేపల్లి రామ్ చందర్ రానున్నారని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 11వ తేదీన మధ్యాహ్నం 12 గంటలకు కాగజ్ నగర్ పట్టణంలోని ఎస్. సి. బస్తీని సందర్శించి, షెడ్యూల్డ్ కులాల ఎంప్లాయిస్ అసోసియేషన్ ప్రతినిధులతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. జిల్లాలోని వివిధ శాఖలకు చెందిన అధికారులు పూర్తి సమాచారంతో పాటు తమ ప్రగతి నివేదికలతో సిద్ధంగా ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆదేశించారు.

# 'అభ్యాస'లో ఆకట్టుకునన భారీ రాఖీ




**మంచిర్యాల, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని అభ్యాస పాఠశాలలో భారీ రాఖీ రూపొందించారు. విద్యార్థులు శుక్రవారం పాఠశాల ఆవరణలో సుమారు 70 అడుగుల రాఖీని 50 మంది విద్యార్థులు రూపొందించి ప్రదర్శించారు. సోదర సోదరీ భావం పెంపొందించేందుకే వినూత్నంగా రాఖీని రూపొందించినట్లు యాజమాన్యం తెలిపారు. అనంతరం పాఠశాలలో రక్షాబందన్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సుధతి, కరస్పాండెంట్ సాన గిరీష్ కుమార్, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్‌లో రాఖీ పండగ సందడి







**ఆసిఫాబాద్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

అన్నాచెల్లులు, అక్క తమ్ముడు ప్రేమానురా గాలకు ప్రతీకగా నిలిచే రాఖీ సందడి జిల్లాలో మొదలైంది. శనివారం రాఖీ పండగ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని మార్కెట్ ప్రాంతం కొనుగోలు దారులతో కిక్కిరిసి పోయింది. పట్టణం లోని వివేకానంద చౌక్, గాంధీచౌక్, అబేద్కర్ చౌక్ రద్దీగా ఉండే వివిధ ప్రాంతాలలో రాఖీల దుకాణాలు వెలిశాయి. వివిధ డిజైన్లతో రూ.10 నుంచి రూ.500 వరకు ధర కలిగిన రాఖీలు అందుబాటులో ఉన్నాయి. విభిన్న అకృతులతో డిజైన్ చేసి రాఖీలను విక్రయిస్తుండడంతో కొనుగోలు దారులు రాఖీలు కొనుగోలు చేస్తున్నారు. ఆసిఫాబాద్ పట్టణంతో పాటు చుట్టు పక్కల మండలాలైన వాంకిడి, కెరమెరి, తిర్యాణి, రెబ్బెన నుంచి ప్రజలు వచ్చి కొనుగోలు చేశారు. రాఖీ పండగ సందర్భంగా ప్రయాణికులతో బస్టాండు ప్రాంగణం కిక్కిరి పోయింది. ప్రభ్వు జూనియర్ కళాశాలలో బీసీ యువజన సఘం ఆధ్వర్యంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రణయ్‌కుమార్, షీ టీం ఇన్‌చార్జి స్వప్న, అధ్యాపక సంఘం రాష్ట్ర నాయకుడు శ్రీనివాస్‌లు పాల్గొని విద్యార్థులు రాఖీలు కట్టారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

**నిర్మల్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

ముఖ్యమంత్రి సహాయనిధిలో భాగంగా నిర్మల్ నియోజకవర్గంలోని 153 మంది లబ్ధిదారులకు మంజూరైన రూ. 37,30, 500/- (ముప్పై ఏడు లక్షల ముప్పై వేల ఐదు వందల రూపాయలు) చెక్కులను బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల అధ్యక్షులు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. అలాగే నిర్మల్ రూరల్ మండలంలోని రత్నాపూర్ కాండి పోచంపాడు భాగ్యనగర్ గ్రామాలకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం బీజేపి ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం ఆయన నిర్మల్ పట్టణంలోని కాలనీలో వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మల్ పట్టణాన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ధ్యేయమన్నారు. కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





## వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి

**నిర్మల్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

నిర్మల్‌లో రైతు సేవా సహకార సంఘం నూతన ఫంక్షన్ హాల్‌ను బీజేఎల్పీ నేత, ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, రావుల రాంనాథ్, ఎఫ్ ఏ సి ఎస్ చైర్మన్ ధర్మాజీ గారి రాజేందర్, డైరెక్టర్లు, మున్సిపల్ కమిషనర్, బీజేపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన జిల్లా నేతలు



**ఆదిలాబాద్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ, నేతలు కలిశారు. శుక్రవారం ఢిల్లీలోని తుగ్లక్‌రోడ్‌లోగల అధికార నివాసంలో సీఎంను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, ఎమ్మెల్సీ దండే విఠల్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మల్లెపూల నర్సయ్య, బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆడే గజేంద్ర, మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి సీఎంను కలిశారు. ఈ సందర్భంగా జిల్లాలోని పార్టీ స్థితి గతులపై, పలు సమస్యలు, అభివృద్ధి పనులపై సీఎంతో నేతలు చర్చించారు.

## కేంద్ర వైఖరి పట్ల సీపీఎం నిరసన




**నిర్మల్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

బీహార్ రాష్ట్రంలో ఓటర్ల జాబితా నుంచి అక్కడి ప్రభుత్వం ఓటర్లను తొలగించడానికి నిరసిస్తూ శుక్రవారం నిర్మల్ జిల్లా కేంద్రంలో సిపిఎం పార్టీ ఆందోళన నిర్వహించారు. కేంద్రం బీహార్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆర్డీవో కార్యాలయం నిరసన తెలిపిన పార్టీ నేతలు కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చు కోవాలని డిమాండ్ చేశారు. పార్టీ నాయకులు పసియోద్దీన్ శంభు తిరుపతి పోశెట్టి సురేష్ పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతం

**కాగజ్‌నగర్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్‌లోని ద్వారకానగర్ శ్రీసరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. పాఠశాల సలహా సమితి అధ్యక్షులు ప్రబంధకారిణి సభ్యులు దాసరి వెంకటేష్ దంపతులు పూజ నిర్వహించగా, పూర్వ పోషకులు, పోషకులు, పూర్వ విద్యార్థులు, హితైషులు, ప్రధానాచార్యులు, ఆచార్యులు, విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐతో విచారణ జరిపించాలి

**కాగజ్‌నగర్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

హైదరాబాద్‌లో సిట్ విచారణ సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే డా.పాల్వాయి హరీష్‌బాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న సిట్‌పై ప్రజల్లో అనుమానాలున్నాయని అన్నారు. ఫోన్ ట్యాపింగ్ వంటి తీవ్రమైన కేసుల్లో సీబీఐ విచారణ ద్వారానే నిజాలు వెలుగులోకి వస్తాయని ఆయన వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఉంటే ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే రామారావు పటేల్, ఎమ్మెల్సీలు, బీజేపీ నేతలు పాల్గొన్నారు.



## వరలక్ష్మీ పూజలో పాల్గొన్న కలెక్టర్ రాజర్షి షా





**ఆదిలాబాద్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

అతి పురాతనమైనది హిందూ ధర్మం అని, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకునే బాధ్యత మన అందరిపైనా ఉందని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మన ధర్మాన్ని కాపాడడంతో పాటు మన రాబోయే తరాలకు ముఖ్య ముగా యువతకు మన హిందూ ధర్మం సం ప్రదాయాలను అందించాలని ఇటువంటి అనే క కార్యక్రమాలను చేయడంలో సనాతన హిందూ ఉత్సవ సమితి సభ్యులు ఎప్పుడు ముందుంటారని అన్నారు. శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మి వ్రతం పూజలో భాగంగా ఆదిలాబాద్‌లోని శ్రీ రామచంద్ర గోపాలకృష్ణ మఠంలో సనాతన హిందూ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి, అమ్మవారికి కలెక్టర్ ప్రత్యేక పూజలు చేశారు. సామూహిక వరలక్ష్మీ వ్రతం పూజలో పెద్ద ఎత్తున మహిళ లు పాల్గొని వేద పండితుల మంత్రోచ్చారణల నడుమ లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆర్డీఓ స్రవంతి, జిల్లా గిరిజన క్రీడల అధికారి కొరెడ్డి పార్థ సారథి, ఉత్సవ సమితి అధ్యక్షులు ప్రమోద్ కుమార్ ఖత్రి, గౌరవ అధ్యక్షుడు బండారి వామన్, ఉపాధ్యక్షులు రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

## షీటీమ్‌పై కలెక్టర్ రాజర్షిషాకు ఫిర్యాదు

**ఉపాధ్యాయులపై కేసులు నమోదు చేస్తున్నారు..**
**షీటీమ్ అవగాహన తరగతులతో తప్పుడు ఫిర్యాదులు**
**పాఠశాలల్లో ఉపాధ్యాయులు విధులు నిర్వహించడం కష్టతరమవుతుందని ఆవేదన**

**ఆదిలాబాద్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

షీటీంలు అత్యుత్సాహం ప్రదర్శిస్తూ ఉపాధ్యాయులపై పోక్సో కేసులు నమోదు చేస్తున్నారని పీఆర్టీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొమ్ము కృష్ణకుమార్, నారాయణ స్వామి అన్నారు. ఈమేరకు కలెక్టర్ రాజర్షిషాను శుక్రవారం కలిసి ఫిర్యాదు చేశారు. షీటీమ్ అవగాహన తరగతులతో విద్యార్థులతో ప్రత్యేకంగా సమావేశమై ఉపాధ్యాయులపై కేసులు నమోదు చేస్తున్నారని తెలిపారు. ఎస్పీ వద్ద మెప్పు పొందేందుకు ఇలా వ్యవహరిస్తు న్నారని పేర్కొన్నారు. ఈ చర్యలతో సమాజంలో ఉపాధ్యాయులపై నమ్మకం కోల్పోయే విధంగా, భార్య భర్తల మధ్య మనస్పర్థలు వచ్చి తమ పిల్లల ఎదుట చులకనభావానికి గురై అఘాయిత్యానికి పాల్పడే అవకాశం ఉందని తెలిపారు. ఇటీవల ఓ పాఠశాల ఉపాధ్యాయుడిపై పోక్సో కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారని, మరుసటి రోజు విద్యార్థులు ర్యాలీ నిర్వహించి తమ ఉపాధ్యాయుడు తప్పు చేయ లేదని రోడ్డుపైకి వచ్చారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు విధులు నిర్వహించడం కష్టతరమవుతుందని పేర్కొన్నారు. దీంతో నాణ్యమైన విద్య అందకుండా పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు.





**సోషల్ మీడియాపై**

## పోలీసుల నిరంతర నిఘా

**కుమ్రంభీం జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్**

**ఆసిఫాబాద్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

సోషల్ మీడియాపై జిల్లా పోలీసుల నిఘా ఉందని.. విద్వేషాలు రెచ్చగొట్టే వ్యాఖ్యలు, ఇతరుల మనోభావాలు దెబ్బతినే విధంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు ఉంటాయని ఎస్పీ కాంతిలాల్ పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. వచ్చే గణేష్ ఉత్సవాలు. మిలాద్ ఉన్ నబి పండుగలను జిల్లా ప్రజలు కులమతాలకు అతీతంగా జరుపుకో వాలని కోరారు. ట్విట్టర్. ఫెస్బుక్, ఇంస్టాగ్రామ్. వాట్సప్ ల్లో ఒక వర్గాన్ని కించప రిచేలా వీడియోలు. ఇతరులకు ఫార్వర్డ్ చేసిన ఆగ్రూప్ అడ్మిన్‌పై చర్యలు ఉంటాయని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను జిల్లా ప్రజలు జాగ్రత్తగా గమనించి.! ఫార్వర్డ్ చేయాలని కోరారు.

## రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ



**మంచిర్యాల, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

జనగామ జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి జావెలిన్ మీట్‌లో జిల్లా కేంద్రంలోని కార్మెల్ పాఠశాల విద్యార్థి ప్రతిభ కనబర్చినట్లు ప్రిన్సిపాల్ సిస్టర్ సారూప్య తెలిపారు. శుక్రవారం పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్టేట్ మీట్ లో జావెలిన్ 14 సంవత్సరాల బాలికల విభాగంలో తృతీయ స్థానం సాధించిన సృష్టి యోగ్యతను వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ సీమ, సిస్టర్ సోఫియాలతో కలిసి అభినందించారు.

## ముథోల్‌లో భారీ వర్షం

**ముథోల్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

ముథోల్‌తో పాటు ఆయా గ్రామాలలో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది. గత కొన్ని రోజుల నుంచి వర్షం పడకపోవడంతో ఆందోళన చెందిన రైతులకు ఈ వర్షం కాస్తా ఉరటనిచ్చింది. ముథోల్ మండలంలో 98.2 మి.మీ మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైయింది. దీంతో లోతట్టు ప్రాంతాలలో వర్షం నీరు చేరింది. అలాగే మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో వర్షం నీరు చేరింది. కుంటాల మండలంలో నూ ఉరుములతో కూడిన భారీ కురిసింది.






**ఆదివాసీలు పచ్చని ప్రకృతి ఒడిలో జీవించే అడవి బిడ్డలు.. సంప్రదాయాలు, కట్టుబాట్లే రాజ్యాంగంగా బతికే వారి జీవన విధానం విభిన్నం.. విలక్షణమైన ఆహార్యం.. ఆసక్తిగొలిపే వస్త్రధారణ, ప్రత్యేకమైన ఆహారపు అలవాట్లు వారి సొంతం.. ఆధునికతకు, అభివృద్ధికి దూరంగా, చట్టాలు, హక్కులు అంటే ఏమిటో తెలియక మరో ప్రపంచంలో జీవిస్తున్నారు. అడవి తల్లిని నమ్ముకుని జీవిస్తున్న వారు నిత్యం సమ్యలతో సావాసం చేయాల్సిన దుస్థితి.. పాలకులు పట్టించుకోకపోవడంతో అరిగోస పడుతున్న ఆదివాసీల జీవనంపై ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా ప్రత్యేక కథనం**




## ఆది నుంచీ అదే వేదన..!

# ఉద్యమాలే ఊపిరిగా

■ అనాదిగా భూమి కోసం భుక్తి కోసం తప్పని పోరాటం.. ■ గూడేల్లో కనీస సౌకర్యాలూ కరువే ■ దయనీయ స్థితిలో బతుకులు వెళ్లదీస్తున్న వైనం ■ ఆదివాసీల జీవితాల్లో వెలుదేదీ ■ కనీస సౌకర్యాలూ కరువే ■ ఇప్పటికీ దరిచేరని సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు ■ అస్తిత్వం కోసం పోరాటం ■ విద్య, వైద్యం, రవాణా అంతంత మాత్రమే ■ ఇప్పుడు ఉనికి కోసమే పోరాడాల్సిన దౌర్భాగ్యం ■ అడవి తల్లి ఒడిలో.. మారని అడవి బిడ్డల బతుకులు ■ సరైన వైద్యం సదుపాయాలు లేక గాలిలో కలుస్తున్న ప్రాణాలు ■ నేడు ప్రపంచ ఆదివాసీ దినోత్సవం..



**గోండు గూడెం నుంచి ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి**

సమాజానికి దూరంగా అడవులే ఆటపట్టుగా నివసిస్తున్న ఆదివాసులు తమ అస్థిత్వం కోసం ఉద్యమమే ఊపిరిగా మనుగడను సాగిస్తున్నారు. తమ సంస్కృతి సంప్రదాయాలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ భవిష్యత్తుపై ఆశలతో అడ వి ఒడిలో జీవనం సాగిస్తున్నారు. తమ సమస్యల సాధన కోసం తరతరాల నుంచి ఉద్యమాలు చేస్తూనే ఉన్నారు. ఇంకా ఉద్యమాలు కొనసాగుతూనే ఉన్నాయి. గత 8 నెలల నుంచి ఆదివాసుల ఆదివాసీ ఉద్యమాలు ఉవ్వెత్తున ఎగిసిపడుతున్నాయి. తమ మనుగడకే ప్రమాదకరంగా మారిన లంబాడాలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ ఉద్యమాలు సాగుతున్నాయి. ఆదివాసీ గూడాల్లో స్వయం పాలనను ప్రకటించుకున్నారు. మాఊళ్లో మారాజ్యం నినాదంతో ఆదివాసీ గూడాలు ఉద్యమంలో తలామునకలై ఉన్నాయి. అనేక పోరాటాలకు నిలయమైన ఆదిలాబాద్ అడవుల్లో ఆదివాసుల బతుకులు ఇంకా మారలేదు. ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్బంగా ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసీలు స్థితి గతులు , ఆదివాసుల పోరాటాలపై ప్రత్యేక కథనం.. అడవుల జిల్లా ఆదివాసుల జిల్లాగా పేరుగడించిన ఆదిలాబాద్ జిల్లాలో ఆదివాసులు మనుగడ కోసం అస్థిత్వ పోరాటాలు చేస్తూనే ఉన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో గిరిజనుల జనాభా ఐదులక్షల పై చిలుకు ఉంది. ఆదిమ జాతులైన గోండ్, కొలాం, తోటి , ప్రదాన్, నాయక్‌పోడ్, కోయ, మన్నెవార్ తదితర ఆదివాసీ తెగలు జిల్లాలో ఉన్నాయి. స్వాతంత్ర్యం కంటే పూర్వం నుంచి ఆదివాసులు భూమి కోసం, భుక్తి కోసం విముక్తి కోసం పోరాటాలు జరుపుతూనే ఉన్నారు. ఆదివాసులు తమ సంస్కృతి సంప్రదాయాలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. తమ ఆరాధ్య దైవాలను ఏడాది పొడవున స్మరించుకోవడం వారి సంస్కృతిలో భాగం. ఏడాది పాటు పండుగలు జరుపుకోవడం ఆనవాయితీ. పండుగైన పబ్బమైన ఆటపాటలకు ప్రాధాన్యమిచ్చి తమ జీవితాలకు అవసరమైన వినోదాన్ని వెతుక్కుంటున్నారు. ఆదిలాబాద్ జిల్లాలోని ఆదివాసుల విశిష్ట జీవన శైలి ప్రతీ ఒక్కరిని ఆకర్శిస్తుంది. జిల్లాలో కొమరంభీం , రాంజీ గోండ్, ఇంద్రవెల్లి పోరాటాలు జాతీయ దృష్టిని ఆకర్శించాయి. జిల్లాలో శాంతి భద్రతల సమస్య తీవ్రమైనప్పుడు ప్రభుత్వాలు సంస్కరణలు ప్రవేశపెడుతున్నాయే తప్ప ఆదివాసుల జీవనప్రమాణాల్లో మార్పులు తీసుకువచ్చే విధంగా సంస్కరణలు అమలు కావడం లేదు. విద్యావైద్య వ్యవసాయ రంగాల్లో ఆదివాసులు ఇంకా వెనుకబడి ఉన్నారు. ఇప్పుడిప్పుడే ఆదివాసులు చదువువైపు మొగ్గు చూపుతున్నారు. చదువుకారణంగా ఆదివాసీ యువతలో గణనీయమైన మార్పులు వచ్చాయి. నాగరికులకు సమానంగా పోటి పడే స్తాయిలో ఎదుగుతున్నారు. జిల్లాలో ఆదిమ గిరిజనులై కొలాం , తోటి, జాతులు ఇంకా అనగారిపోయి ఉన్నాయి. ఆదివాసుల అభివృద్ధికి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి పథకాల ఫలాలు మారుమూలల్లో ఉండే ఆదివాసులకు అందకపోవడం వల్ల వారి బతుకులు ఛిద్రమవుతున్నాయి. గిరిజనులకు విద్యాసౌకర్యాలు పెంపొందించేందుదకు ఆశ్రమ పాఠశాలలు , ఏకోపాధ్యాయ పాఠశాలలు ఏర్పాటు చేయడం వల్ల అడవి ఒడిలో అక్షర దీపాలు వెలిగాయి. సామాజిక చైతన్యం కొట్టొచ్చినట్లు కనబడుతుంది. వేషభాషల్లోనూ మార్పులు వచ్చాయి. తరతరాలుగా దోపిడి పీడనకు గురైన ఆదివాసులు తమ మన ుగడ కోసం చేస్తున్న పోరాటాలు ప్రతీ ఒక్కరిని ఆలోచింప చేస్తున్నాయి. గిరిజన ప్రాంతాల్లో సత్వర అభివృద్ధి సాధించేందుకు ప్రభుత్వం సూక్ష్మస్థాయి ప్రణాళికలు అమలు చేయకపోవడంతో అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉంది.

### ఆదివాసీ దినోత్సవానికి భారీ ఏర్పాట్లు...

జిల్లాలో ఆదివాసుల పోరాటం ఉవ్వెత్తున ఎగిసిపడుతున్న తరుణంలో ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకునేందుకు ఆదివాసీ సంఘాలు పూర్తి ఏర్పాట్లుచేశాయి. జిల్లా స్థాయి నుంచి గూడెం స్థాయి వరకు ఊరురా ఆదివాసీ దినోత్సవాన్ని ఏర్పాటు చేసేందుకుఏర్పాటు చేశారు. గోండు గూడాల్లో ఆదివాసుల సంస్కృతి ఉట్టిపడేలా కార్యక్రమాలు చేపట్టేందుకు నిర్ణయించారు. గూడాల్లో ఆదివాసీ సంస్కృతి జెండాలను ఎగురవేసి సంప్రదాయ వాయిద్యాలతో ఊరేగింపులు జరిపి ఆదివాసీ సంస్కృతిని ప్రపంచానికి చాటి చెప్పాలని నిర్ణయించారు.



## వర్షాకాలంలో మరణమృదంగం..



వర్షాకాలం వచ్చిదంటే చాలు.. మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్ లాంటి జ్వరాలు, వివిధ రోగాలతో పెద్ద సంఖ్యలో గిరిజనలు మృత్యువాతపడుతున్నారు. స్థానికంగా వైద్యసిబ్బంది అందుబాటులో ఉండకపోవడం, వ్యాధులపై అవగాహన లేకపోవడం, వర్షాకాలంలో రోడ్లు దెబ్బతినడం, వాగులపై వంతెనలు లేకపోవడంతో ఆ గ్రామాలు దాటి వెళ్లే పరిస్థితి లేకపోవడం, ఏరోగమయినా దానికదే తగ్గిపోతుందనే అతివిశ్వాసంతో ఏ యేటాకాయేడు మృతుల సంఖ్య పెరుగుతున్నది.. ఉట్నూర్ ఏజెన్సీలోని కొన్ని గ్రామాలకు వెళ్లాంటే నేటికీ కాలికనడకే శరణ్యం.. కనీసం ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లలేని పరిస్థితి. 108 వెళ్లలేదు.. ఫలితంగా వర్షాకాలం వ్యాధుల బారిన పడితే ప్రాణాలు కోల్పవడం పరిపాటిగా మారింది.. టైగర్‌జోన్ పరిధిలో 36 గ్రామాలు దట్టమైన అటవీ ప్రాంతంలోనే ఉన్నాయి.. వీటిని విడతలవారీగా తరలించాలన్న ఆలోచనలతో అటవీశాఖ అధికారులు ఉన్నప్పటికీ సరైన న్యాయం చేయలేకపోతున్నారు. పరిహారం అందజేత, పునరావాస కల్పనలో ప్రభుత్వం విఫలమవుతున్నది.. ఉమ్మడి జిల్లాలోని ఆదివాసీలు షెడ్యూల్ ప్రాంతలో పీసా, 1/70 అటవీ హక్కుల చట్టం ప్రకారం తిర్యాణి, కైరిగూడ, డోర్లీ, చింత్‌పెల్లి, ఏవాయి గూడెం, పల్లంగూడ, బోరిగాంలాంటి గ్రామాల ప్రజలకు అటవీ హక్కుల కింద భూములివ్వాలని పోరాడుతున్నా లాభం లేకుండా పోతున్నది.




**తరాలు మారినా ఆదివాసీల తలరాతలు మాత్రం మారడం లేదు.. అడవులకే పరిమతమైన అడవి బిడ్డల అభివృద్ధి ఎండమావుల్లాగానే కనిపిస్తోంది.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనుల అభివృద్ధి, సంక్షేమానికి ఏటా భారీగా నిధులు కేటాయిస్తున్నా దళారుల దోపిడీ.. అధికారుల అవినీతి పెరిగిపోయి గిరిజనుల అభివృద్ధి అడుగంటిపోయింది.. సమాజానికి దూరంగా కొండాకోనల్లో అడవులే ఆధారంగా జీవిస్తున్న ఆదివాసీల జీవితాలను వెలుగులోనికి తెచ్చేందుకు ఐక్యరాజ్యసమితి 1994లో జరిగిన సమావేశంలో ఏటా ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసీ దినోత్సవం జరుపుకోవాలని పిలుపునిచ్చింది..**

## గిరిజనుల జీవనం.. ప్రత్యేకం..! సహజసిద్ధ వనరులే పని ముట్లు

రోజుకో మోడల్.. వారానికో స్టైల్.. నెలకో కొత్త పరికరం.. ఇలా ఎప్పటికప్పుడు మారిపోతున్న ఆధునిక ప్రపంచంలో గిరిజన జీవన శైలి మాత్రం సంప్రదాయాన్ని దాటడం లేదు.. నేటికీ సహజసిద్ధమైన వనరుల నుంచి తయారు చేసుకున్న పరికరాల వినియోగంతోనే వారి బతుకు బాట సాగుతోంది.. అడవి తల్లి ఒడే వారికి నీడ కాగా, అక్కడ లభించే రాళ్లు, చెక్కలే నిత్యావసరాలకు ఉపయోగించే వస్తువులు.. ప్లాస్టిక్ వస్తువులు, ఆధునిక పరికరాలైన మిక్సీలు, గ్రైండర్లు, మిషన్లు ప్రస్తుతం రాజ్యమేలుతుండగా, గిరిజన గ్రామాల్లో మాత్రం ఇప్పటికీ కర్రలతో చేసిన నాగళ్లు.. పశువులకు దాణా వేసేందుకు కొండల్లో లభించే బండరాళ్లను ఉపయోగిస్తున్నారు.














# స్టేషన్‌కు వచ్చే బాధితులకు అండగా ఉండాలి

- పోలీస్ స్టేషన్‌కు వస్తే సత్వర న్యాయం జరుగుతుందనే నమ్మకం, భరోసా కల్పించాలి..
- స్టేషన్‌కు వచ్చే వారి పట్ల మర్యాద ప్రవర్తించాలి
- మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్
- దండేపల్లి పీఎస్‌ను ఆకస్మికంగా చేసిన డీసీపీ

**దండేపల్లి, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు పోలీసులు అండగా ఉండాలని మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం డీసీపీ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పిటిషన్ లను, రికార్డ్ లను తనిఖీ చేశారు. సిబ్బంది పనితీరు, నమోదు చేయబడిన కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ప్రజలతో, ఫిర్యాదుదారులతో ఎలా ప్రవర్తిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధి, భౌగోళిక పరిస్థితులు, లా అండ్ ఆర్డర్ ఇష్యూస్, గ్రామాల్లో ఎలాంటి నేరాలు అధికంగా జరుగుతున్నాయనే తదితర అంశాలను ఎస్ఐ ని అడిగి తెలుసుకున్నారు. పోలీస్ అధికారులు సిబ్బంది వివరాలు, వారు చేస్తున్న విధులు, పని తీరు, వారికి ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితుల ఫిర్యాదుల విషయంలో వెంటనే స్పందించి విచారణ చేపట్టి న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. అదే విధంగా పల్లె నిద్ర కార్యక్రమాలు నిర్వహించి ప్రజల సమస్యలు, ఫిర్యాదులు తెలుసుకొని సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని, గంజాయి,మత్తు పదార్థాల, పిడియస్ రైస్, గుడుంబా సరఫరా, విక్రయం, అక్రమ రవాణా, సేవించడం వంటి వాటిపై, అసాంఘిక కార్యకలాపాలపై నిరంతర నిఘా ఉంచాలన్నారు. మారుమూల గ్రామాల్లో గ్రామస్తులు, యువతకు అవగాహనా కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని ఆయన ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు. డీసీపీ వెంట మంచిర్యాల ఏసీపీ ప్రకాష్, దండేపల్లి ఎస్ఐ తైసినోద్దీన్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

## ఉపాధ్యాయుడిపై సస్పెన్షన్ వేటు

**తాంసి, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
తాంసి మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌లో స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న కీర్తిరాజ్ గీతేశ్వర్‌పై కలెక్టర్ రాజర్షిషా ఆదేశాల మేరకు విద్యాశాఖ అధికారులు సస్పెన్షన్ వేటు వేశారు. సదరు ఉపాధ్యాయుడు విద్యార్థినిలపై వేధింపులకు పాల్పడుతున్నాడని ఇటీవల తాంసి పోలీస్ స్టేషన్ లో పోక్సో కేసు నమోదైన విషయం తెలిసిందే. దీంతో ఆయనను సస్పెండ్ చేశారు.

## పశువుల్లో సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**బజార్‌హత్నూర్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
రైతులు తమ పశువులకు సోకే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి పర్వీజ్ అహ్మద్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పశువైద్యశాలలో ఉచిత లంపి స్కిన్ (ముద్ద చర్మ వ్యాధి) నివారణ టీకాల శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పశువుల్లో వచ్చే సీజనల్ వ్యాధులైన లంపి స్కిన్ ( ముద్ద చర్మ వ్యాధి) బ్యూటంగ్ (నీలి నాలుక వ్యాధులపై రైతులకు అవగాహన కల్పించారు. ముద్దపు చర్మవ్యాధి సోకితే పాడి రైతుకు ఆర్థికంగా తీవ్ర నష్టం వాటిల్లుతుందని, పాల దిగుబడి గణనీయంగా తగ్గి రైతుకు ఆర్థికంగా కోలుకోలేని దెబ్బ తగులుతుందని అన్నారు. పశువుల్లో, గొర్రెలకు వ్యాధి నివారణ టీకాలను వేశారు. పశు సంపదను కాపాడుకోవాలని ఈ సందర్భంగా పాడిత రైతులకు సూచించారు. కార్యక్రమంలో రైతులు, పశు వైద్య సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## శివసాగర్ చెరువులో ఎన్డీఆర్ఎఫ్ బృందం మాక్‌డ్రిల్

**మంచిర్యాల, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని గుడిపేట 13వ ప్రత్యేక పోలీస్ బెటాలియన్‌కు చెందిన ఎస్‌డిఆర్ఎఫ్ రెస్క్యూ బృందం శుక్రవారం జిల్లా కేంద్రంలోని శివసాగర్ చెరువులో సాధన చేశారు. కమాండెంట్ వెంకటరాములు ఆధ్వర్యంలో మాక్‌డ్రిల్ చేస్తున్న బృందానికి మంచిర్యాల అగ్నిమాపక శాఖ సిబ్బంది సహకారం అందించారు. ప్రకృతి వైప రీత్యాల నుంచి ప్రజలను కాపాడే అధునాతన పరిక రాలను ఎలాంటి విపత్కర పరిస్థితుల్లో ఏ విధంగా వినియోగించాలనే పలు అంశాలతో పాటు కఠిన సమయాల్లో ఆపదలో ఉన్నవారిని ఏ విధంగా రక్షించాలనే అంశాలపై సాధన చేశా రు. మంచిర్యాల జిల్లా అగ్నిమాపక అధికారి భగవాన్ రెడ్డి, అసిస్టెంట్ కమాండెంట్ నాగేశ్వరరావు, ఆర్ఎస్ఐ అశోక్, ఎస్సై సురేశ్ పాల్గొన్నారు.



## జన్నారం సైబర్ క్రైం కేసులో
# ఏపీకి చెందిన మరో నలుగురు అరెస్టు

- పరారీలో మరో ఇద్దరు ప్రధాన నిందితులు
- మాస్టర్ మైండ్ జాక్ ఖాతాలో భారీగా నగదు..
- ముమ్మరంగా కేసు దర్యాప్తు
- రంగంలోకి దిగిన ప్రత్యేక బృందాలు



**జన్నారం, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పొన్కల్ కేంద్రంగా సైబర్ క్రైంకు పాల్పడిన ఏపీకి చెందిన మరో నలుగురు నిందితులను శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. అంతర్జాతీయ సైబర్ నేరగాళ్లయిన ఆంధ్రప్రదేశ్ చెందిన నలుగురిని అరెస్ట్ చేసి, కోర్టులో హాజరు పరిచినట్లు మంచిర్యాల ఏసీపీ ప్రకాష్ తెలిపారు. ఏపీలోని విజయనగరం జిల్లా కోమరాడ మండలంలోని సీతమాంబపురం గ్రామానికి చెందిన బోను జయవర్ధన్, అదే జిల్లాలోని బొబ్బిలి మండలం కోమటిపల్లివాసి, జియో సిమ్ సెల్స్‌మెన్ మోతి సింహాద్రి, పార్వతీపురం జిల్లా పార్వతీపురం గ్రామానికి చెందిన ఎయిర్‌టెల్ ప్రమోటర్ పోటనూరి జగదీష్, మన్యం పార్వతీపురం జిల్లా సీతానగరం మండలంలోని ఇప్పలవలస గ్రామానికి చెందిన ఎయిర్‌టెల్ ప్రమోటర్ లక్ష్మోజి తేజలు అరెస్ట్ చేసినట్లు తెలిపారు. మరో ఇద్దరు సైబర్ నేరగాళ్లయిన కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం వేదాంతపురం గ్రామానికి చెందిన పాలవలసల సాయి కృష్ణ అలియాస్ జాక్, అలియాస్ రాజు, ఆంధ్రప్రదేశ్‌కు రాష్ట్రంలోని విజయనగరం జిల్లా కోమరాడ మండలంలోని సీతమ్మ పురం గ్రామానికి చెందిన పిసినిక సంతోష్‌లు పరారీలో ఉన్నట్లు తెలిపారు. ఇదే కేసులో ఇప్పటికే గొట్ల రాజేష్ యాదవ్‌ను, కామేష్, బావుబాపయ్య, బావుమధుకర్లను గత నెల 30న అరెస్టు చేయగా, వారిని హైదరాబాదు ఎల్బీనగర్ పోలీసులు విచారణ నిమిత్తం అరెస్ట్ చేసి చర్లపల్లి జైలుకు తరలించారు. అంతర్జాతీయంగా జరిగిన సైబర్ క్రైం కేసు ఛేదనకు దర్యాప్తును పోలీసులు ముమ్మరం చేశారు. హైదరాబాద్‌తో పాటు వివిధ రాష్ట్రాలకు ఈ కేసుతో సంబంధం ఉండటంతో పోలీసు అధికారులను అప్రమత్తమయ్యారు. ఇందులో ప్రధాన నిందితుడైన జాక్‌కోసం ప్రత్యేక బృందాలతో అన్వేషిస్తున్నారు.



## ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావును పరామర్శించిన మంత్రి సీతక్క

**మంచిర్యాల, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావును పంచాయతీరాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క శుక్రవారం హైదరాబాద్‌లోని కిమ్స్ ఆస్పత్రిలో పరామర్శించారు. ఆయన కాలుకు జరిగిన ఆపరేషన్ వద్ద ఇన్‌ఫెక్షన్ కావడంతో మరోసారి ఆపరేషన్ చేసి ఇన్ ఫెక్షన్‌ను తొలగించారు. త్వరగా కోలుకుని ప్రజల్లోకి రావాలని మంత్రి ఆకాంక్షించారు. డీసీసీ అధ్యక్షురాలు కె.సురేఖ పాల్గొన్నారు.

## ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

**లక్షెట్టిపేట, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
వాహన డ్రైవర్లు ప్రతీ ఒక్కరూ ట్రా ఫిక్ రూల్స్ పాటించాలని ఏసీపీ ప్రకాష్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని కేవీఆర్ ఫంక్షన్ హాలులో లక్షెట్టిపేట పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఏసీపీ మా ట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలను నడ పకూడదని వాహనాలు నడిపే సమయంలో వాహన పత్రాలను వాహనం వెంట ఉంచుకోవాలన్నారు. స్కూల్ బస్సు డ్రైవర్లు తమ విధులను అంకిత భావంతో చేయాలని స్కూల్ పిల్లల జీవితాలు తమ చేతుల్లో ఉన్నాయన్న విషయం గమనించాలన్నారు. అనంతరం బాధ్యతగా విధులు నిర్వహిస్తున్న ఆటో డ్రైవర్ రాజును ఏసీపీ సన్మానించారు.కార్యక్ర మంలో లక్షెట్టిపేట సీఐ రమణమూర్తి, ఎస్సై సురేష్, ఎస్సై-2రామయ్య, దండేపల్లి ఎస్సై తహసీయోద్దీన్ పాల్గొన్నారు.





# లాభాల వాటా కోసం ఐక్య ఉద్యమాలు

**మందమర్రి, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**
2024-25 ఆర్థిక సంవత్సరంలో సింగరేణి సంస్థ సాధించిన వాస్తవ లాభాలను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి వ్యాప్తంగా ఐక్య ఉద్యమాలకు సిద్ధంగా ఉన్నామని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ బ్రాంచ్ కార్యదర్శి సాంబారు వెంకటస్వామి స్పష్టం చేశారు. గత ఆర్థిక సంవత్సరం సంస్థకు వచ్చిన లాభాలను ప్రకటించాలని కోరుతూ శుక్రవారం ఏరియాలోని అన్ని గనులు, డిపార్ట్ మెంట్ల కార్మికులతో సంతకాలను సేకరించి అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం మారిన, గుర్తింపు సంఘం మారిన సింగరేణిలో లాభాల ప్రకటన తీరు మారడం లేదని మండిపడ్డారు. సంస్థ సాధించిన లాభాలను ప్రకటించకుండా యాజమాన్యం మీనమేషాలు లెక్కించడంపై కార్మికుల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందన్నారు. లాభాల వాటా పంపిణీ పై గుర్తింపు సంఘం గొప్పలు చెబుతు గతంలో తాము గెలిచినప్పుడు జూన్, జూలైలో ఇప్పించామని చెబుతున్న గుర్తింపు సంఘం నాయకులు ఆర్థిక సంవత్సరం ముగిసి ఐదు నెలలు అవుతున్నప్పటికీ యజమాన్యంతో లాభాలను ఎందుకు ప్రకటింపచేయడం లేదని ఆయన ప్రశ్నించారు. లాభాల ప్రకటన ఆలస్యం అవుతుండడంతో కార్మికులలో గుర్తింపు సంఘం తమ ప్రభావం కోల్పోతుందని, ప్రాతినిధ్య సంఘం ఎన్నిసార్లు వినతి పత్రాలు సమర్పించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా యాజమాన్యం లాభాలు చెప్పకుండా ఆలస్యం చేస్తుందని విమర్శించారు. ప్రతిపక్ష కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్న పట్టించు కోకపోవడం చూస్తుంటే కార్మిక సంఘాల ప్రభావం తగ్గించేలా ఉన్న లేబర్ కోడులను పరోక్షంగా సంస్థలో అమలు చేస్తున్నట్లు స్పష్టమవుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సింగరేణిలో పారి శ్రామిక అశాంతిని రేకెత్తించాలని ప్రభుత్వాలు, యాజమా న్యాలు కలిసి కుట్ర పన్నుతున్నాయని దీనిలో భాగంగానే కార్మికులలో కార్మిక సంఘాల ప్రభావాన్ని తగ్గించే చర్యలు చేపట్టడం సరైనది కాదన్నారు. గత ఆర్థిక సంవత్సరం లాభాల ప్రకటన ఆలస్యం చేసి సగం లాభాలను పక్కకు పెట్టడం పట్ల కార్మికులు తీవ్ర నిరాశతో ఉన్నారని మళ్ళీ అలాంటి పనులు చేయకుండా సంస్థకు వచ్చిన వాస్తవ లాభాలు ప్రకటించి 35% లాభాల వాటా ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ కార్య దర్శి అల్లి రాజేందర్, సీనియర్ నాయకులు రామగిరి రామస్వామి, అలువాల సంజీవ్, ఐలయ్య నాయకులు దెబ్బటి తిరుపతి, శ్రీధర్, కార్మికులు పాల్గొన్నారు.




# ప్రభాస్ ఫ్యాన్స్ కు బంపర్ ఆఫర్..

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా, సెన్సేషనల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందనున్న భారీ చిత్రం "స్పిరిట్" కోసం కాస్టింగ్ కాల్ అనౌన్స్ చేశారు మూవీ టీం. ఇంకా షూటింగ్ మొదలవ్వక ముందే ఈ ప్రాజెక్టుపై భారీ అంచనాలు ఉన్నాయి, ఇప్పుడు చిత్రబృందం 13 నుండి 17 ఏళ్ల మధ్య వయసున్న మేల్ యాక్టర్స్ కోసం ఓ ప్రత్యేకమైన కాస్టింగ్ కాల్ విడుదల చేసింది.ఈ కాస్టింగ్ కాల్ ద్వారా యాక్టింగ్ పై ఇంట్రెస్ట్ ఉన్న యువ నటులకు ప్రభాస్‌తో కలిసి నటించే అరుదైన అవకాశం లభించనుంది. ఈ చిత్రం రూ. 300 కోట్ల భారీ బడ్జెట్‌తో "టీ సిరీస్", "భద్రకాళి పిక్చర్స్" సంస్థలు నిర్మించనున్నాయి. సెప్టెంబరు చివరలో షూటింగ్ మొదలవ్వనుండగా, ప్రీ ప్రొడక్షన్ పనులు శరవేగంగా సాగుతున్నాయి.ఎవరు అప్లై చేయవచ్చు?13 నుండి 17 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలి.చిన్న వయసులో ఉన్న ప్రభాస్ పాత్రకి తగినట్లు ఉండేలా, షార్ట్ హెయిర్ స్టైల్ కు సిద్ధంగా ఉండాలి.నటనపై ఆసక్తితో పాటు సెల్ఫ్ కాన్ఫిడెన్స్ ఉండాలి. ఈ సమాచారం అన్నింటినీ spirit. bhadrakalipictures@gmail.com ఈ ఈమెయిల్‌కి పంపాలి.. మరిన్ని వివరాలకు 7075770364 no ను సంప్రదించండి.

# ఫ్యాన్స్ కు కిక్కిస్తున్న నాని



టాలీవుడ్ నేచురల్ స్టార్ నాని వరుస విజయాలతో దూసుకెళ్తున్నారు. రీసెంట్ గా హాయ్ నాన్న, సరిపోదా శనివారం, హిట్ : థర్డ్ కేస్ చిత్రాలతో బ్యాక్ బ్యాక్ హిట్స్ తన ఖాతాలో వేసుకున్నారు. ఇప్పుడు 'ది పారడైజ్' అంటూ మరో పీరియాడిక్ యాక్షన్ డ్రామాతో సిద్ధమవుతున్నారు. ఇప్పటికే 'రా స్టేట్మెంట్' పేరుతో విడుదలైన గ్లిమ్ప్స్ వీడియో విపరీతమైన హైప్ క్రియేట్ చేసింది. ఈ క్రమంలో మూవీ నుంచి మరో అదిరిపోయే అప్డేట్ ఇచ్చారు మేకర్స్. నాని ఫస్ట్ లుక్ పోస్టర్ విడుదల చేశారు. అలాగే నాని పాత్ర పేరును రివీల్ చేశారు. ఇందులో నాని జడల్ అనే పాత్రలో కనిపించబోతున్నారు.పోస్టర్‌లో, నాని ఇంతకు ముందెన్నడూ చూడని అవతారంలో కనిపిస్తూ ఫ్యాన్స్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపాడు. డ్రెడ్‌లాక్డ్ జడలు, మందపాటి గడ్డం, హ్యాండిల్‌బార్ మీసాలతో గంభీరంగా కనిపిస్తున్నాడు. నాని మెడలో మందపాటి గొలుసులు, రాక్షసుడి బొమ్మతో ఉన్న ఒక లాకెట్ పాత్ర శక్తిని సూచిస్తోంది. అలాగే నాని బ్యాక్ గ్రౌండ్ లో కత్తులు, బుల్లెట్లతో తయారు చేయబడిన వృత్తాకార ఆయుధం సినిమా ఇంటెన్సిటీ తెలిసేలా చేస్తోంది. మొత్తానికి సినిమాలో నాని పాత్ర రా అండ్ రస్టిక్ గా ఉండబోతుందని ఫస్ట్ లుక్ చూస్తే అర్థమవుతోంది. మరోసారి శ్రీకాంత్ ఓదెల-నాని కాంబినేషన్లో రాబోతున్న ఈ సినిమా 'దసరా' కి మించి ఉండబోతుందని తెలుస్తోంది. అంతేకాదు నాని కెరీర్ లోనే ఇదొక డిఫరెంట్ అండ్ కొత్త కాన్సెప్ట్ తో రూపొందుతున్నట్లు సమాచారం.

# ఓటీటీలోకి 'కొత్తపల్లిలో ఒకప్పుడు'..



ఓటీటీ వేదికగా ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది 'కొత్తపల్లిలో ఒకప్పుడు సినిమా. ఈ కామెడీ డ్రామా మూవీ ఈ నెల 22 నుంచి 'ఆహా' లో స్ట్రీమింగ్ కానుంది. 'ఆహా గోల్డ్' సబ్‌స్క్రిప్షన్ ఉంటే 24 గంటల ముందే సినిమాని చూడొచ్చని 'ఆహా' వెల్లడించింది. 'కొత్తపల్లి పిలుస్తోంది' అంటూ సోషల్ మీడియాలో ఓ పోస్టర్ రిలీజ్ చేసింది. ఈ చిత్రం జులై 18న బాక్సాఫీసు ముందుకొచ్చిన సంగతి తెలిసిందే. 'కేరాఫ్ కంచరపాలెం', 'ఉమా మహేశ్వర ఉగ్రరూపస్య' సినిమాల నిర్మాత ప్రవీణ పరుచూరి దర్శకత్వం వహించిన తొలి సినిమా ఇది. హీరో రానా సమర్పకుడిగా వ్యవహరించారు. మనోజ్ చంద్ర, మౌనిక తదితరులు ఈ సినిమాతో టాలీవుడ్‌కు పరిచయమయ్యారు.



# శ్రీలీల అప్పుడు మిస్సైనా ఇప్పుడు మిస్ కాలేదు

కన్నడ సినిమాతో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన శ్రీలీల ఆ తర్వాత తెలుగు సినిమాల్లోకి ఎంట్రీ ఇచ్చి టాలీవుడ్ లో సక్సెస్‌ఫుల్ హీరోయిన్ గా కొనసాగుతుంది. శ్రీలీల నుంచి రీసెంట్ గా రిలీజైన కొన్ని సినిమాలు ఆమెకు అనుకున్న సక్సెస్ ను ఇవ్వకపోయినా అమ్మడికి ఆఫర్లు మాత్రం తగ్గడం లేదు. కేవలం తెలుగు లోనే కాకుండా పలు భాషల్లో తన సత్తా చాటుతోంది శ్రీలీల.ప్రస్తుతం తెలుగులో పవర్ స్టార్ సరసన ఉస్తాద్ భగత్‌సింగ్ తో పాటూ మరికొన్ని క్రేజీ ప్రాజెక్టులు చేస్తున్న శ్రీలీల బాలీవుడ్ ఎంట్రీకి రెడీ అయిన విషయం తెలిసిందే. దాంతో పాటూ తమిళంలో సుధా కొంగర దర్శకత్వంలో శివ కార్తికేయన్ హీరోగా తెరకెక్కుతున్న పరాశక్తిలో కూడా నటిస్తోంది. అయితే ఇప్పుడు శ్రీలీల తమిళంలో మరో క్రేజీ ఆఫర్ ను పట్టేసింది.గుడ్ బ్యాడ్ అగ్లీ సినిమా తర్వాత అజిత్ కుమార్, అధిక్ రవిచంద్రన్ కలిసి మరో సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. AK64 వర్కింగ్ టైటిల్ తో తెరకెక్కనున్న ఈ సినిమా ప్రస్తుతం ప్రీ ప్రొడక్షన్ వర్క్స్ లో ఉంది. ఈ అక్టోబర్ నుంచి సినిమా షూటింగ్ ను మొదలుపెట్టి 2026 సమ్మర్ లో సినిమాను రిలీజ్ చేయాలని చూస్తుండగా ఈ క్రేజీ ప్రాజెక్టులో శ్రీలీల స్థానం సంపాదించుకుంది.

# బాలికల గురుకులంలో యువకుల చొరబాటు

## నలుగురు యువకుల అరెస్టు



**బెల్లంపల్లి, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల కళాశాల ప్రాంగణంలోకి గోడ దూకి వచ్చి విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన బెల్లంపల్లి మండలానికి చెందిన నలుగురు యువకులను అరెస్టు చేసినట్లు తాళ్ల గురిజాల ఎస్సై రామకృష్ణ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం, ఈనెల 6న రాత్రి 12 గంటలకు కళాశాల ప్రాంగణంలోకి నలుగురు వ్యక్తులు గోడదూకి వచ్చారని ప్రిన్సిపల్ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ప్రిన్సిపల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు జరుపగా కోనూరు కిరణ్, దుగుట సంజయ్(మాల గురిజాల), కొంజన కిరణ్, గొల్లపల్లి కిరణ్(చర్లపల్లి) గ్రామాలకు చెందిన వ్యక్తులు అతిగా మద్యం సేవించి ప్రహరీ గోడ దూకి విద్యార్థినులను ఉద్దేశించి అసభ్య పదజాలంతో మాట్లాడారని తెలిపారు. కళాశాల వాచ్మెన్ అప్రమత్తమై వారిని పట్టుకునే ప్రయత్నం చేయగా గోడదూకి పారిపోయినట్లు తెలిపారు. పారిపోయిన వ్యక్తులను శుక్రవారం పట్టుకొని అరెస్టు చేసినట్లు ఎస్సై రామకృష్ణ తెలిపారు. రాత్రి సమయంలో గస్తీ ముమ్మరం చేస్తున్నట్లు చెప్పారు. ఎవరైనా రాత్రి సమయంలో అనుమానాస్పదంగా కనబడినా, అసాంఘిక చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.



### ఆర్థిక ఇబ్బందులతో

## వివాహిత ఆత్మహత్య

**కాసిపేట, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

కాసిపేట మండలం దేవాపూర్ గ్రామానికి చెందిన గంగాధరి వాణి(44) అనే వివాహిత కరీంనగర్‌లోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు దేవాపూర్ ఎస్సై ఏ.గంగారాం తెలిపారు. ఆయన కథనం ప్రకారం, మృతురాలు వాణికి దేవాపూర్ గ్రామానికి చెందిన శంకర్ అనే వ్యక్తితో 20 ఏళ్ల కిందట వివాహమైందన్నారు. ఆమెకి 11 ఏళ్ల కుమారుడు ఉన్నట్లు తెలిపారు. భర్త శంకర్ మద్యానికి అలవాటు పడి ఎటువంటి పని చేయకపోవడంతో ఆమె కుట్టుమిషన్ తొక్కుకుంటూ ఇంటి భారాన్ని మోస్తున్నట్లు ఎస్సై తెలిపారు. కుటుంబ ఆర్థిక పరిస్థితి భరించలేక గురువారం మధ్యాహ్నం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. ముందుగా భర్త ఆమెను దేవాపూర్ కంపెనీ ఆసుపత్రికి తీసుకెళ్లారని పరిస్థితి విషమించడంతో అంబులెన్స్ లో భర్త శంకర్, ఆమె తమ్ముడు రవీందర్‌లు కరీంనగర్ లోని మెడికవర్ ఆసుపత్రిలో చికిత్స చేయిస్తుండగా గురువారం సాయంత్రం మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలి తండ్రి భూమయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై గంగారాం తెలిపారు.

### ఆత్మహత్యకు కారణమైన

## ఇద్దరు వ్యక్తుల అరెస్టు



**నెన్నెల, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

నెన్నెల మండలం గంగారాం గ్రామంలో దుర్కి అనిల్ మృతి కేసులో అతని భార్య రాజేశ్వరి, వివాహేతర సంబంధం పెట్టుకున్న మాడపల్లి తిరుపతిని శుక్రవారం పోలీసులు అరెస్ట్ చేశారు. అనిల్ తండ్రి ఫిర్యాదు మేరకు వీరిని అరెస్ట్ చేసి, బెల్లంపల్లి జ్యుడీషియల్ కోర్టులో రిమాండ్‌కు తరలించినట్లు బెల్లంపల్లి రూరల్ సీఐ అనూక్ తెలిపారు.

## నాటు సారా స్వాధీనం

**దహెగాం, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

కాగజ్‌నగర్ డివిజన్ పరిధిలోని దహెగాం మండలం పీకలగుండంలో నాటుసారా రవాణా చేస్తున్న వాహనంతో పాటు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు ఎక్సైజ్ సీఐ రవి తెలిపారు. ఆయన కథనం ప్రకారం, ఆ గ్రామంలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా కల్వడ గ్రామానికి చెందిన అజ్మీరా రాములు, పాల్వ సురేష్ ఆటోలో 20 లీటర్ల నాటుసారా తరలిస్తుండగా స్వాధీన పరుచుకున్నట్లు తెలిపారు. ఈ తనిఖీలలో ఎస్సై లోభానంద్, ఐ.సురేష్, సిబ్బంది పాల్గొన్నారు.



## పందిని ఢీకొని యువకుడి మృతి

**కుభీర్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**



మండలంలోని పార్డీ (బీ) గ్రామ సమీపంలో గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమా దంలో రంగశివుని తండాకు చెందిన పవార్ సచిన్ అనే యువకుడు మృతి చెందాడు. ఎస్సై కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. సచిన్ తన బైక్‌పై సాయంత్రం కుభీర్ సంతకు వస్తుండగా పార్డి(బీ) సమీపంలో పంది తగిలి క్రిందపడి తీవ్రగాయాల పాలయ్యాడు. వెంటనే చికిత్స నిమిత్తం అతడిని భైంసాకు తరలించారు. మెరుగైన వైద్యం కోసం నిజామాబాద్‌కు తరలిస్తుండగా మృతి చెందాడు. అతడి భార్య సిమ్లా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి భార్యతోపాటు కూతురు, తల్లితండ్రులు ఉన్నారు.

## దాడిచేసిన వ్యక్తి రిమాండ్

**ఆదిలాబాద్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

బార్‌కు వెళ్లి బిల్లు చెల్లించకుండా గందరగోళం సృష్టించి కౌంటర్‌పై ఉన్న వ్యక్తిపై దాడిచేసిన ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్‌లోగల శివబార్‌లో 11న ఇచ్చోడకు చెందిన జయవంత్‌రావు, ఆదిలాబాద్ పట్టణంలోని న్యూహౌసింగ్ బోర్డుకు చెందిన సాయినాథ్ మద్యం సేవించారు. రూ.1,850 బిల్లు కాగా రూ.1,500 మాత్రమే ఇచ్చి గొడవకు దిగారు. జాదవ్ శ్రీనివాస్ గ్లాస్‌తో బార్ అకౌంటెంట్ కలీమ్‌పై దాడికి పాల్పడ్డాడు. దీంతో బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా శ్రీనివాస్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.

### ట్రాక్టర్ ట్రాలీని ఢీకొని

## యువకుడి దుర్మరణం

**ముథోల్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

భైంసా-నిర్మల్ జాతీయ రహదారి మాటేగాం సమీపంలో ఆగి ఉన్న ట్రాక్టర్ ట్రాలీని ద్విచక్రవాహనంతో ఢీకొని యశ్వంత్ (21) అనే యువకుడు దుర్మరణం చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని పేండ్ పెల్లి గ్రామానికి చెందిన యశ్వంత్, కుంసర గ్రామానికి చెందిన విలాస్ శుక్రవారం భైంసాకు వచ్చారు. పనులు ముగించుకుని భైంసా నుంచి ద్విచక్రవాహనంపై మాటేగాం గ్రామ సమీపంలో రోడ్డుపై ట్రాక్టర్ ట్రాలీ ఫంక్షర్ కావడంతో అక్కడే నిలిపి ఉంచారు. రోడ్డుపై ఉన్న ట్రాలీని వీరు ద్విచ క్రవాహనంతో ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో గాయాలపాలైన క్షతగాత్రులను స్థానికులు హుటాహుటిన 108లో భైంసా ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా పేండ్‌పెల్లి చెందిన యశ్వంత్ మృతి చెందాడు.



## చికిత్స పొందుతూ ఒకరి మృతి

**జన్నారం, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగిన వ్యక్తి హైదరాబాద్‌లో చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. ఎస్సై అనూష తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని రోటిగూడకు చెందిన గాలి నాగేశం (40) రెండేళ్ల క్రితం ఉపాధి నిమిత్తం దుబాయికి వెళ్లి పని దొరకక ఇంటికి వచ్చాడు. ఈ క్రమంలో అప్పుల పాలయ్యాడు. అప్పులు తీర్చడానికి భూమి కౌలుకు తీసుకుని వ్యవసాయం చేశాడు. అయినా అప్పు తీరకపోవడంతో మద్యానికి బానిసయ్యాడు. ఈ క్రమంలో ఈనెల 5న మద్యం మత్తులో గడ్డి మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు లక్సెట్టిపేట ప్రభుత్వాస్పత్రికి తీసు కెళ్లారు. మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందాడు. మృతుడికి భార్య విజయ, కూతురు, కొడుకు ఉన్నారు. విజయ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

### ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డికి

## మతిభ్రమించి మాట్లాడుతున్నాడు

**నిర్మల్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

సీఎం రేవంత్ రెడ్డిపై నిర్మల్ ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు సరికాదని టీపీసీసీ సభ్యులు సుదర్శన్, సారం గాపూర్ ఏఎంసీ చైర్మన్ అబ్దుల్‌హది అన్నారు. శుక్రవారం నిర్మల్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గురువారం మహేశ్వర్ రెడ్డి భైంసాలో సీఎంపై ఇష్టాను సారంగా వ్యాఖ్యలు చేశారన్నారు. డిసెంబర్‌లోపు సీఎం మారబోతున్నాడని మతిభ్రమించి మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే తన స్థాయి మరిచి సీఎంను విమర్శిస్తే రోడ్లపై తిరగనివ్వమని హెచ్చరించారు. ఎమ్మెల్యే అయినప్పటికీ నిర్మలకు నెలకోసారి వచ్చి వెళ్తున్నారని మండి పడ్డారు. కార్యక్రమంలో ఆత్మ చైర్మన్ రాంరెడ్డి, అయ్యన్నగారి పోశెట్టి, వేణుగోపాల్, విద్యాసాగర్ రెడ్డి, కొట్టె శేఖర్, ఖలీమ్, వాజిద్ అహ్మద్, జిశాన్, మజరాఖాన్, రమేశ్ పాల్గొన్నారు.






## పేకాటస్థావరంపై పోలీసుల దాడి

**ఆసిఫాబాద్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

పేకాట స్థావరం పై టాస్కోర్స్ పోలీసులు శుక్రవారం దాడి చేసి పేకాట ఆడుతున్న ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు టాస్కోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. ఆసిఫాబాద్ మండలంలోని సాలేగూడ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు దాడి చేయగా వసక పాండురంగ్. కావుడే తిరుపతి. గుర్నులే పుంజు పట్టుబడగా విరి వద్ద 800 రూపాయల నగదు స్వాధీనం చేసుకుని ముగ్గురిపై కేసు నమోదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## ఎడ్లబండి పైనుంచి పడి ఒకరి మృతి

**కోటపల్లి, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

మండలంలోని పిన్నారం గ్రామానికి చెందిన తనుగుల మల్లయ్య (45) శుక్రవారం ఎడ్లబండి కిందపడి మృతి చెందాడు. మల్లయ్య తన భార్య కవితతో వ్యవసాయ పనుల నిమిత్తం ఎడ్లబండిపై వెళ్తుండగా మార్గ మధ్యలో బోల్తాపడింది. ఈ ప్రమాదంలో మల్లయ్య ఛాతి పైనుంచి బండి చక్రం వెళ్లగా అపస్మారక స్థితికి వెళ్లాడు. వెంటనే కవిత 108 లో మల్లయ్యను చెన్నూర్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా పరీక్షించిన వైద్యులు అతడు చనిపోయినట్లు నిర్ధారించారు. కవిత ఫిర్యాదు మేరకు ఎస్సై రాజేందర్ కేసు నమోదు చేశారు.

## పాము కాటుకు యువకుడి మృతి

**దహెగాం, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**



పాము కాటుకు గురైన యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ ఘటన మండలంలో ని పంబాపూర్ గ్రామంలో చోటు చేసుకుం ది. కుటుంబీకులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పంబాపూర్ గ్రామానికి చెందిన కంబాల మహేశ్ (22) ఈనెల 2న ఇంట్లో ఉండగా లగ్గాం గ్రామానికి చెందిన బాబా అనే వ్యక్తి ఫోన్ చేసి బాత్రూమ్లో పాము ఉంది కొట్టడానికి రావాలని పిలిచాడు. దీంతో మహేశ్ వెంటనే బాబా ఇంటికి వెళ్లి బాత్రూమ్ డోర్ తీస్తున్న క్రమంలో పాము కాటు వేసింది. వెంటనే మహేశ్ కుటుంబీకులకు విషయం తెలుపగా దహెగాం ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం బెల్లంప ల్లికి తీసుకువెళ్లారు. అక్కడి నుండి మంచిర్యాల ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మహేశ్ శుక్రవారం మృతి చెందాడు. మృతుడి పెదనాన్న పోశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై విక్రమ్ తెలిపారు.

(ప్రభాత సమాచారం, హెల్త్ డెస్క్)

**మనం తీసుకునే ఆహారాల వల్లే శరీరంలో మంచి, చెడు కొలెస్ట్రాల్ పెరుగుతుంటాయి. మంచి కొవ్వు ఆరోగ్యానికి అనేక ప్రయోజనాలు అందుతాయని.. చెడు కొలెస్ట్రాల్ వల్ల అర్థరైటిస్, గుండె జబ్బుల ముప్పు పెరగుతుందని నిపుణులు చెబుతున్నారు. అందుకే ఆరోగ్యంగా ఉండాలంటే దీనిని తగ్గించుకోవాలని సూచిస్తున్నారు. ఇందుకోసం ఈ ఆహార పదార్థాలను రోజూవారీ ఆహారంలో చేర్చుకోవాలని సలహా ఇస్తున్నారు. ఈ నేపథ్యంలోనే అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం.**





» ఓట్స్, చిరుధాన్యాలు, నట్స్, బార్లీని ఆహారంలో చేర్చుకొంటే చెడు కొలెస్ట్రాల్ సమస్య దరి చేరదని నిపుణులు చెబుతున్నారు. వీటిలో ఉండే బెటా గ్లూకాన్ శరీరంలో పేరుకొన్న చెడు కొలెస్ట్రాల్‌ను పోగొడుతుందని వెల్లడిస్తున్నారు. ఉదయం అల్పాహారంగా ఓట్స్‌తో చేసే పదార్థాలను పండ్ల ముక్కలతో కలిపి తీసుకొంటే మంచిదని సూచిస్తున్నారు. అలాగే ప్రొటీన్లు, పీచు పుష్కలంగా ఉండే బీన్స్, బఠాణీలు, రాజ్మాతో చేసే వంటకాలు రక్తపోటును అదుపులో ఉంచుతాయని వివరిస్తున్నారు. హృద్రోగానికి కారణమయ్యే కొలెస్ట్రాల్‌గా మారే చెడు కొవ్వును తగ్గిస్తాయని అంటున్నారు. ఇంకా పీచు, ఖనిజలవణాలు పుష్కలంగా ఉండే గింజ ధాన్యాలు, శనగలు, బాదం, వేరుశనగ, అక్రోట్లు రోజూ ఆహారంలో ఉండేలా జాగ్రత్తపడాలని తెలిపారు. వీటితో శరీరానికి మంచి కొలెస్ట్రాల్ అందుతుందని పేర్కొన్నారు.

**పండ్లు :** యాపిల్, ద్రాక్ష, స్ట్రాబెర్రీలతోపాటు అవకాడో, నారింజ, బత్తాయి వంటి సిట్రస్ పండ్లలో మెండుగా ఉండే పెక్టిన్.. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుందని తెలిపారు. ఇంకా సోయా పాలను అల్పాహారంతో కలిపి తీసుకొంటే ఈ సమస్యకు దూరంగా ఉండొచ్చని వెల్లడిస్తున్నారు. బ్లూబెర్రీస్, అరటి, స్ట్రాబెర్రీస్‌లోని యాంటీ ఆక్సిడెంట్స్ శరీరంలోని కొవ్వును పెరగకుండా సమన్వయం చేస్తాయని వివరిస్తున్నారు. ఇందులో

**వెల్లుల్లి :**



» ఇందులో ఉండే అల్లిసిన్ అనే రసాయనం చెడు కొలెస్ట్రాల్‌ను పెరగకుండా నియంత్రిస్తుందని అంటున్నారు. ఇంకా శరీరంలో అనవసరంగా పేరుకుపోయే కొవ్వును ఇది కరిస్తుందని.. ఫలితంగా హృద్రోగాలకూ దూరంగా ఉండొచ్చని చెబుతున్నారు. రోజూ పరగడుపున రెండు వెల్లుల్లి రెబ్బలను నమిలి మింగితే ఎన్నో ప్రయోజనాలు అందుతాయని వెల్లడిస్తున్నారు.

» "తాజా పండ్లు, కూరగాయలు, ఓట్స్ లో పీచు అధికంగా ఉంటుంది. ఇవి ఆహారం ద్వారా వెళ్లే కొవ్వు శరీరంలోకి చేరి పేరుకు పోకుండా ఉంటుంది. సోయాలో ఉండే గుణాలు చెడు కొలెస్ట్రాల్ను తగ్గిస్తాయి. పప్పులు, చిక్కుళ్లు తీసుకోవడం ద్వారా నీటిలో కరిగే పీచును ఎక్కువగా పొందవచ్చు. ఇది రక్తంలో కొవ్వును బయటకు తీసుకువచ్చేలా చేస్తుంది."

– డాక్టర్ మధులిక ఆరుట్ల,
పోషకాహార నిపుణులు

పీచుతో పాటు యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ



ఇన్‌ఫ్లమెటరీ గుణాలు పుష్కలంగా ఉంటాయని.. ఇవి రక్తసరఫరాను మెరుగ్గా ఉంచుతాయని చెబుతున్నారు. ఫలితంగా కొలెస్ట్రాల్ పేరుకోకుండా కాపాడి హృద్రోగాలు, బ్రెయిన్ స్ట్రోక్స్ రాకుండా పరిరక్షిస్తాయని వెల్లడిస్తున్నారు.

**చేపలు :** చేపల్లో పుష్కలంగా ఉండే ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్స్ రక్తంలో గడ్డలు ఏర్పడకుండా చేయడమే కాకుండా కొలెస్ట్రాల్ స్థాయులను తగ్గిస్తాయని తెలిపారు. అందుకే వారానికి కనీసం రెండు లేదా మూడుసార్లు చేపలు తినాలని సూచిస్తున్నారు. ఇంకా కనోలా నూనె, అవిసెగింజలు, వాల్‌నట్స్ వంటివీ చెడు కొలెస్ట్రాల్‌ను దరిచేరనివ్వని అంటున్నారు. దీంతో పాటు వంటల్లో వెజిటబుల్ ఆయిల్స్ వినియోగం మంచిదని వివరిస్తున్నారు.



# పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలి





**ఆదిలాబాద్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

11న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజర్షి షా క్యాంప్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య, ఇతర శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. నులిపురుగుల నిర్మూలన కోసం 1 నుండి 19 సంవత్సరంలోపు వారందరికీ ఆల్బెండజోల్ మాత్రలు మాత్రలు తప్పకుండా వేయించాలని జిల్లా కలెక్టర్ అన్నారు. జిల్లా కలెక్టర్, ఆకలి మందగించడం తదితర ఆరోగ్య మాట్లాడుతూ 1 నుండి 19 ఏళ్ల వయస్సులో సమస్యలు ఏర్పడతాయని, వీటివల్ల చదువుపై ఏకాగ్రత కోల్పోతారని అన్నారు. నులి పురుగుల నిర్మూలనకు ఆల్బెండజోల్ మాత్రలు వేయాలన్నారు. అన్ని పాఠశాలలు, హాస్టల్స్, ఆరోగ్యశాఖ అధికారులతో పాటు సంబంధిత అంగన్‌వాడీ కేంద్రాలలో ఈ మాత్రలు అందుబాటులో ఉన్నాయని పిల్లలందరికి తప్పకుండా వేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి అంగన్వాడీ కేంద్రం, పిల్లలలో నులిపురుగులు ఉండటం వలన పాఠశాల, కళాశాలకు ఒక అంగన్వాడీ కా వారిలో పోషకాహార లోపం, రక్తహీనత ర్యకర్త, ఆశా కార్యకర్త, ఏఎన్ఎం లను ,ఆశా కార్యకర్త,ఏఎన్ఎంలను అనుసంధానం చేయాలని, రెసిడెన్షియ ల్ పాఠశాలలు కళాశాలలో ఉన్న ఏఎ న్ఎంలు లేదా నర్సింగ్ ఆఫీసర్లు సంబంధిత ఇన్స్టిట్యూషన్‌లో అందరికీ అందించాలన్నారు. జిల్లాలో ఒకటి నుండి 19 సంవత్సరాల లోపు 2,06,127 మంది పిల్లలు ఉన్నారన్నారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య శాఖాధికారి రవీందర్ రాథోడ్, మాట్లాడుతూ మాత్రల వలన ఎలాంటి ఆరోగ్య సమస్యలు రావని, ఎలాంటి అపోహలు ఉండకూడదన్నారు. మధ్యాహ్నం భోజనం అనంతరం మాత్రలు విద్యార్థులకు చేయాలన్నారు. అధికారులు, ఆర్బీఎస్‌కే బృందాలు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తాయని, 18వ తేదీన మరోసారి వేయడం జరుగుతుందన్నారు.



## స్వర్ణ ప్రాజెక్ట్ గేటు ఎత్తివేత

**సారంగాపూర్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

మహారాష్ట్రలో గురువారం రాత్రి, శుక్రవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షాలకు స్వర్ణ ప్రాజెక్ట్ కి భారీగా వర దనీరు చేరడంతో అధికారులు మూడో గేటు ఎత్తి దిగువకు నీటిని వదిలారు. ప్రాజెక్ట్ పూర్తిస్థాయి నీటిమట్టం 1,183 అడుగులు (1.484 టీఎంసీలు) కాగా, ఉదయం 6గంటల వరకు ఏకంగా 80వేల క్యూసెక్కులు రావడంతో 1,182.5 అడుగులకు చేరింది. అప్రమత్తమైన అధికారులు ప్రాజెక్ట్ మూడో గేటు ఎత్తి అంతే మొత్తంలో దిగువకు నీటిని వదిలారు. ప్రస్తుతం 1,182.5 అడుగుల వద్ద నీటిమట్టం స్థిరంగా ఉంచామని ఏఈ మధుపాల్ తెలిపారు.

## మత్స్యకారుల చిక్కిన భారీ చేపలు

**మంచిర్యాల, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధి గుడిపేట శివారులోని ఎల్లంపల్లి ప్రాజెక్ట్ ఓ మత్స్యకారుడు చేపల కోసం వేసిన వలకు శుక్రవారం రెండు భారీ చేపలు చిక్కాయి. బొచ్చ చేపల్లో ఒక్కో చేప 18 కిలోలకు పైగా ఉన్నాయి. కిలోకు రూ.200 చొప్పున విక్రయించారు.



## ఆదివాసీ భవనం ముస్తాబు

**కెరమెరి, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

నేడు నిర్వహించే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రం లోని ఆదివాసీ భవన్ ముస్తాబైంది. ఆదివాసీ అనుబంధ సంఘాల నాయకులు దగ్గరుండి పనులు చేయించారు. ఇప్పటికే మండలంలోని అధికారులతో పాటు వివిధ సంఘాల నాయకులకు ఆహ్వాన పత్రాలు అందించారు. మండలంలోని జోడేఘాట్‌లో ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి.



## ఆరోగ్యవంతమైన జీవనమే ప్రదానం

**- ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**- ఆరోగ్య పాఠశాలపై సమీక్షా సమావేశం**

**ఆదిలాబాద్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

ఆరోగ్య పాఠశాల రెండవ విడత కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సమీక్ష సమావేశం నిర్వహించ బడింది. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 18 మండలాలకు చెందిన పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులు ఆరోగ్యంపై నిర్వహించిన వివిధ ప్రదర్శనలను జిల్లా కలెక్టర్ రాజర్షి షా స్వయంగా పరిశీలించారు. విద్యా ర్థుల ప్రదర్శనలు సృజనాత్మకత, అవగాహన ఆరోగ్యంపై పెంపొందించిన చైతన్యం దృష్టిలో ఉంచుకొని కలెక్టర్ స్టూడెంట్ చాంపియన్‌లుగా ఎంపికైన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు



(సర్టిఫికేట్లు) అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఆరోగ్యంపై చైతన్యం పెంపొందించడమే కాకుండా, సమాజంలో ఆరోగ్య సంస్కృతిని కలిగించేందుకు విద్యార్థులు మార్గదర్శకంగా మారతారని కలెక్టర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. అన్ని మండలాల, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయకర్తలు ఈ కార్యక్రమ విజయవంతానికి కృషి చేసినందుకు కలెక్టర్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

## పోలీసులకు మహిళా మోర్చా రాఖీలు

**ఉట్నూర్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

ఉట్నూర్ మండల పోలీసులకు బీజేపీ మహిళా మోర్చా నాయకులు శుక్రవారం రాఖీలు కట్టారు. బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఆదేశాల మేరకు, 'ఆపరేషన్ సింధూర్' విజయవంతం చేసిన కేంద్ర ప్రభుత్వ కార్యక్రమాన్ని పురస్కరించుకొని ఈ రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ సీఐ ప్రసాద్, పోలీస్ సిబ్బందితో పాటు బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ సుమన్ బాయి, మహిళా నాయకులు పాల్గొన్నారు.





అన్నంటే.. అమ్మను, నాన్నను మరిపించేవాడని.. ఆడపడుచులను అనురాగంతో ఆదరించేవాడని పౌర్ణమి వచ్చింది.. రాఖీ తెచ్చింది.. తమ అన్నలకు, తమ్ముళ్లకు 'రాఖీ' కడదామని.. ఎన్నో సంతోషాలను మూటగట్టుకుని.. అమ్మగారింటికి వస్తారు.. ఆడపడుచులు.. ఇదంతా గతం.. అయ్యో ఇలా జరిగిందని గతం గురించి.. ఇక ముందు ఏమవుతుందోనని భవిష్యత్తు గురించి.. ఆలోచిస్తూ వర్తమానాన్ని మరిచిపోతున్నారు.. నాటి ప్రేమానురాగాలకు 'ధర'కడుతున్న కాలం.. అన్నా చెల్లెళ్ల అనుబంధానికి కలికాలం.. అమ్మతనంలో అనురాగం 'పాలు'.. కల్తీ అవుతున్న తరుణం.. నీ కడుపులో నులివెచ్చగా సేద తీరుతున్న నాకు మూడు మాసాలు.. తొమ్మిది మాసాలు మోయాల్సిన నన్ను ఎవరు అని తెలుసుకోవాలని.. నాకు 'పరీక్ష'పెట్టావు.. 'ఆడపిల్ల'నని తెలియగానే అక్కర్లేదనుకుంటున్నావు.. గతమంతా ఇలానే అనుకుంటే.. భవిష్యత్తు ప్రశ్నార్థకమే కదా.. అమ్మంటే అనురాగం అనుకున్నా... కానీ నా నమ్మకం అపనమ్మకమైనప్పుడు.. దేన్నని నమ్ముతాం..? ఎవర్నని నమ్ముతాం.? ఒక్కక్షణంమే కదా? ఊపిరి పీలుస్తున్నంత కాలమే కదా..! తల్లి బిడ్డల్ని ప్రేమిస్తుంది చెట్టువేళ్లను, నది ప్రవాహాన్ని నమ్ముకుంటుంది. కానీ నువ్వు నా నమ్మకాన్ని వమ్ము చేయాలనుకుంటున్నావు.. నీ ఆశలకు నా శ్వాసను బలివ్వాలనుకుంటున్నావు.. అందరు తల్లులు 'ఆడజన్మ'ను అసహ్యించుకుంటే సృష్టి ఎలా నడిచేది.. కాలచక్రం ఎలా తిరిగేది.. స్వాతంత్ర్యం అంటే.. అర్ధరాత్రి ఆడవాళ్లు ఒంటరిగా తిరిగిన రోజైతే.. కనీసం 'కనులు' తెరిచే అదృష్టం లేనప్పుడు.. ఆడవాళ్లంటే.. అబలలు అనేది కాలగర్భంలో కలిసి.. అన్నింట్లో రాణిస్తున్నారు.. అందరితో కలిసిమెలసి.. ఆటల్లో రాణించే 'సైనా'.. అంతరక్షింలోకి దూసుకెళ్లిన 'సునీతా'.. పాలన పగ్గాలు చేపట్టిన పాటిల్.. ఇలా ఏరంగమైనా ఆకాశమే హద్దు.. అతివలను ఎదగకుండా ఆపొద్దు.. భావితరాల భవిష్యత్తు ప్రశ్నార్థకం కావద్దంటే.. 'ఆడపిల్ల' అనే పరీక్షలు వద్దు.



# అన్నా..చెల్లెళ్ల అనుబంధం

## నేడు రక్షా బంధన్

**ఆడపడుచులు తమ మెట్టింటి నుండి పుట్టింటికి వచ్చి సోదరుల ముంజేతికి రక్షా కడతారు. అన్నాచెల్లెళ్ల మధ్య అనురాగానికి ప్రతీకగా కాకుండా సమాజంలో మానవ బంధాలను పెంచడంలోనూ రాఖీ పండుగ దోహదపడుతుందని చెప్పవచ్చు. శ్రావణ పౌర్ణమి సందర్భంగా నిర్వహించే రక్షాబంధన్ వేడుకలు శనివారం ఘనంగా జరగనున్నాయి. ఏటా ఎంతో ఘనంగా జరుపుకునే రాఖీ పండుగ కొన్ని ప్రాంతాల్లో జంధ్యాల పౌర్ణమిగా పిలిచే ఈ పండుగ శ్రావణ పౌర్ణమి రోజున జరుపుకుంటారు.**





### చరిత్ర చెబుతున్నదేమిటి..

పురాణాలు, ప్రాచీన గ్రంథాలలోనే కాదు, రాఖీ సంప్రదాయం మన చరిత్రలో సజీవంగా సాక్ష్యరిస్తుంది. అలెగ్జాండర్ దేశం మీదకు దండెత్తి వచ్చినప్పుడు, అతడిని తక్షశిల రాజు పురుషోత్తముడు నిలువరించాడు. పురుషోత్తముని చేతిలో తన భర్త హతం అవుతాడనే భయంతో, అలెగ్జాండర్ భార్య రోక్సానా పురుషోత్తముని పతిభిక్ష పెట్టమని వేడుకుంటూ రాఖీని పంపిందట. మొఘల్ పాలనలో చిత్తోడ్ రాజ్యాన్ని ఏలుతున్న కర్నావటి అనే రాణి కూడా అప్పటి మొఘల్ చక్రవర్తి హుమాయున్కి రాఖీని పంపిందని చరిత్ర చెబుతోంది. ఇక రవీంద్రనాథ్ ఠాగూర్ సైతం స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రజలందరినీ ఏకతాటిపై తెచ్చేందుకు రక్షా బంధనాన్ని ప్రోత్సహించారట.

ఒక కొమ్మకు పూసిన పువ్వులం అనురాగం మనదేలే.. ఒక గూటిన వెలిగిన దివ్వెలం మమకారం మనదేలే.. అని అన్నా చెల్లెళ్లు మనసారా పాడుకునే రక్షాబంధన్ రానే వచ్చింది. సంబరాలు, ఆత్మీయతానురాగాలను మోసుకొచ్చింది. శ్రావణ శుద్ధ పౌర్ణమి జరుపుకునే ఈ పండుగ ప్రస్తుతం ఆధునికతను సంతరించుకుంది. పెద్ద పెద్ద పువ్వులను పోలిన రాఖీలు ఓల్డ్ ప్యాషన్‌గా బావిస్తున్న యువతరం నేడు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లను పోలిన ఆధునిక రాఖీలను కొను గోలు చేస్తున్నారు. అక్కాచెల్లె ళ్లకు అభిమానం, అనురాగం, ఆప్యాయతను పంచుతూ, కష్టనష్టాల్లో, సుఖ సంతోషాల్లో మేము మీకు అండగా ఉన్నామంటు భరోసాను సోదరులకు కల్పించేదే రక్షా బంధన్. బాంధవ్యాలకు అర్థం లేకుండా పోతోంది. వీటి మూలాలు సర్దిపెట్టే వేదికలే పండుగలు. అటువంటి వాటిలో శ్రావణ పౌర్ణమి.. రక్షాబంధన్ ప్రాము ఖ్యత అనన్యం. సంప్రదాయం మాటున దాగిన రాఖీ పౌర్ణమి ప్రతి ఏటా దేశ వ్యాప్తంగా శ్రావణ మాసంలో జరుపు కోవ డం ఆనవాయితీ. తోబుట్టువుల బంధానికి ఎల్లలు అడ్డు రావు. ఒకే రక్తం పంచుకు పుట్టిన వారు విడివిడిగా ఎక్కడ ఉన్న వారి మనసులుమాత్రం దగ్గరగానే ఉంటాయి. ఇలాం టి వారి కోసమే రాఖీ పండుగ వేడుక గా నిలుస్తోంది. ఈ వేళచెల్లెళ్ల అనురాగ బంధం. అక్కా తమ్ముళ్ల అనుబంధం అపురూం.

**అంతా ఆన్‌లైన్ మయం..**

గతంలో ఎక్కడే ఉన్న సోదరుడికి రాఖీ పంపించాల ంటే చాలా ఇబ్బంది పడేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. ఆన్‌లైన్‌లో రాఖీని ఎంపిక చేసి చిరునామా రాస్తే సరిపో తుంది అంతే సోదరుడి తలుపుతట్టి మరీ రాఖీని అం దించే సంస్థలు చాలా వచ్చాయి. నగరాల్లో ఇలా ఉంటే పల్లెవాసులు అయితే ప్రత్యేకంగా సోదరుల దగ్గరకు వెళ్ళి రాఖీ కట్టి తమ ప్రేమానురాగాలను చాటుకుంటారు. నాకు నీవు రక్ష నీకు నేను రక్ష అంటూ కట్టి తమ ఆత్మీయత బాంధవ్యాన్ని వ్యక్త పరుస్తుంటారు. సోదరీ సోదరుల ఆత్మీయత, బాంధవ్యానికి ప్రతీకే రక్షాధారణం. చిలిపితనం పెంకితనం, అనురాగం, అభిమానం, ప్రేమ, ఆప్యాయతలకు అద్దంపట్టే ప్రేమ, ఆప్యాయతలు అమరం.. అన్నా తమ్ముళ్ళకు అక్కా చెల్లెళ్లు కట్టే రాఖీ రక్షాబంధన్ ఎప్పటి నుంచో మన సంప్రదాయంలో ఓ భాగం. అయితే నేటి హైటెక్కు యుగంలోనూ రాఖీ పౌర్ణమిని పట్టణవా సులు, గ్రామవాసులు ఎలా జరుపుకుంటున్నారో వారి మాటల్లోనే విందాం..

**అనురాగానికి ఆత్మీయుతకు ప్రతీక రక్షా బంధనం..**

భారతీయ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిబిం బాలు కావడమే కాకుండా వాటిని సంరక్షించడం లోనుమన పండుగలు దోహదం చేస్తాయి. అందుకు నిదర్శనంగా రక్షా బందనం (రాఖీపండుగ)ను చెప్పుకోవచ్చు. శ్రావణ మాసంలో వచ్చే పౌర్ణమిని శ్రావణ పౌర్ణమి అంటారు. అదే రోజున రక్షా బంధనం పండుగను జరుపుకుంటాం. ఈ రోజున కొత్త యజ్ఞోపవీతాన్ని ధరిస్తారు. శ్రావణీని ఋషి తర్పణం అని కూడా అంటారు. రక్షా బంధనం పండగా అన్నా చెల్లెళ్ళ అనురాగానికి ఆత్మీయతకు ప్రతీకగా నిలుసొంది. రక్షా బంధనం పండుగ రోజున ఎంద దూరంలో ఉన్నప్పటికి సొదరి తన సోదరిడి వద్దకు వచ్చి రాఖీ కడుతుంది. ఈ వేడుక ఎప్పుడు ప్రారంభమైంది అన్నాది చెప్పడం కష్టమే. అనేక కథనాలు ప్రచారంలో ఉన్నాయి.దీనికి పురాణ కథ ఒకటి ప్రచారంలో ఉంది. దేవతలకు, రాక్షసులకు యుద్ధం జరుగుతున్న సమయంలో ఇంద్రుడు మదన పడుతుండ దాన్ని చూసిన ఆయన భార్య శశీదేవి దేవతలు తప్పక గెలుస్తారు నాకు తెలుసని అంటూ ఆ మరుసటి రోజునే శ్రావణి పూర్ణమ ఇంద్రాణి శాస్త్రీయంగా ఒక రక్షా కవచాన్ని తయారు చేసి పతిమైన ఇంద్రుని చేతికి కట్టింది. ఇంద్రుడు రణభూమిలోకి దిగగానే రాక్షసులు పరుగులంఘించుకున్నారు. దేవతలకు విజయం వరించింది. అందు వల్లనే శాస్త్రీయంగా కంకణాలను రాఖీలుగా తయారు చేసి శ్రావణి పౌర్ణమి నాడు దానిని ఏ వ్యక్తి ముంజేతికి కడతారో ఆ వ్యక్తి అన్నింటా విజయం లభిస్తుంది. ఇలా అనేక కథనాలు ప్రచారంలో ఉన్నప్పటికి నేడు పండుగ సోదరుడితో ముడిపడిపోయింది. అయితే మన అన్ని పండుగల్లో కన్నా రాఖీ పండుగకు ఓ ప్రత్యేకత పవిత్రత ఉందని చెప్పవచ్చు. పరిచయం సంబందం లేని ఓ అమ్మాయి అయినప్పటికి ఏ పురుషుడికైనా రాఖీ కట్టనప్పుడు వారివురు సొంత అన్నా చెల్లేలుగా భావిస్తారు. సోదరుడు ప్రేమతో నూతన వస్త్రాలు, నగదు, బంగారం, వెండి కానుకగా ఇచ్చి తన ప్రేమను చాటుకుంటాడు. మొత్తం మీద అన్నా చెల్లేళ్ల మధ్య అనురాగానికి, ఆత్మీయతకు ఈ రాఖీ అద్దం పడుతుందని చెప్పవచ్చు. అన్నా చెల్లేళ్ల అనుబందమే కాకుండా ప్రపంచ దేశాల మధ్య సంబంధాలు పెంపొందాలని ఈ రక్షా బంధనం సందర్భంగా అందరం ఆకాంక్షిద్దాం. రాఖీ పండగ అంటేనే అన్నాచెల్లెళ్ల బంధానికి ప్రతీకగా నిలుస్తుంది. కాలం మారినా.. దూరం పెరిగినా చెరగని బంధం అన్నాచెల్లెళ్ల అనుబంధమని పెద్దలు చెబుతుంటారు. అక్కాత మ్ముళ్ల అనురాగాలు, ఆప్యాయతలకు ప్రతీకగా రాఖీ పండగ. జీవితంలో తనకు ఎళ్లవేళ్లలా రక్షగా ఉండాలని, కష్టసుఖాల్లో తోడుగా నిలువాలని చెల్లెళ్లు తమ సోదరులకు రాఖీ కట్టడం ఆనవాయితీగా వస్తోంది. ఎంత బిజీగా ఉన్నా రక్షాబంధన్‌లు కట్టేందుకు ఆడబిడ్డలు పుట్టింటికి పయణమవుతారు.

### ఎలా ప్రారంభమైందంటే..

పూర్వం దేవతలకు, రాక్షసులకు మధ్య జరిగిన యుద్ధంలో ఓడిపోయిన దేవేంద్రుడు పరివారంతో అమరావతిలో తలదాచుకుంటాడు. భర్త నిస్సహాయతను చూసిన ఇంద్రాణి.. రాక్షస రాజు అమరావతిని దిగ్బంధనం చేస్తున్నాడని గ్రహించి దేవేంద్రుడికి యుద్ధం చేయడానికి ఉత్సహాన్ని, ప్రేరణను కల్పిస్తుంది. ఆ రోజు శ్రావణ పౌర్ణమి కావడంతో పార్వతీ, పరమేశ్వరులను పూజించి దేవేంద్రుడి చేతికి రక్ష కడుతుంది. గమనించిన దేవతలంతా పూజించిన రక్షాలను తీసుకువచ్చి దేవేంద్రుడికి కడుతారు. దీంతో యుద్ధంలో విజయం సాధిస్తాడని ఓ కథ ప్రచారంలో ఉంది.

### పలు విధాలుగా శ్రావణ పౌర్ణమి..

శ్రావణపౌర్ణమి రోజు కేవలం రాఖీ మాత్రమే కాదు ఇతరత్రా ప్రత్యేకతలు కూడా ఆచరిస్తారు. జంధ్యం ఆనవాయితీ ఉన్నవారు నూతన జంధ్యాన్ని ధరిస్తారు. అందుకనే దీన్ని జంధ్యాల పౌర్ణమి అని పిలుస్తారు. ఈ రోజున హయగ్రీవ జయంతిని జరుపుకొంటారు. బెంగాల్ రాష్టంలో ఝూలన్ పౌర్ణమి పేరుతో రాధాకృష్ణుల విగ్రహాలను ఊయలలో ఉంచి ఊరేగిస్తారు. ఉత్తరాది రాష్ట్రాల్లో 'కజరి పౌర్ణమి' పేరుతో గోధుమ నాట్లు వేస్తారు. సముద్రతీరంలో ఉండేవారు 'నరాళీ పౌర్ణమి' పేరుతో సముద్రదేవునికి కొబ్బరికాయలను సమర్పిస్తారు. శ్రావణ పౌర్ణమి రోజున ఎన్ని ఆచారాలు ఉన్నా, రక్షాబంధనానికే తొలి ప్రధాన్యం.



పచ్చని ప్రకృతి ఒడిలో జీవించే అడవి బిడ్డలు సంప్రదాయాలు, కట్టుబాట్లే రాజ్యాంగంగా బతికే వారి జీవినవిధానం విభిన్నం. విలక్షణమైన ఆహార్యం, ఆసక్తిగొలిపే వస్త్రధారణ, ప్రత్యేక ఆహారపు అలవాట్లు వారి సొంతం. ఆధునిక ప్రపంచానికి దూరంగా చట్టాలు, హక్కులు ఏమిటో తెలియని మరో ప్రపంచంలో జీవనం గడుపుతున్నారు. అడవితల్లిని నమ్ముకుని జీవిస్తున్న ఆదివాసీలు ఆచార వ్యవహారాలకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తారు.

# జీ'వనం'

- ఆదివాసీలం.. అడవి బిడ్డలం
- గిరిజన సంస్కృతి వైవిధ్యం
- పండుగల్లోనూ ప్రత్యేకం

నేటి ప్రపంచ ఆదివాసీ దినోత్సవం..



నృత్యం.. విభిన్నం



## కుల దేవతలకు ప్రాధాన్యత..

**- తల్లిడి ఆదినారాయణ, నాగారం సర్పంచ్**

కుల దేవతలకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాం. ఏటా మా దేవతలను కొలు సుకున్న తర్వాతే మిగతా దేవతల మొక్కు చెల్లిస్తాం. పంట చేతికొచ్చాక దేవతలకు సమర్పించాకే మేం తీసుకుంటాం. విత్తనం పండుగ, కొత్తల పండుగ, మేడారం జాతరకు అత్యంత ప్రాధాన్యత ఇస్తాం.

## కట్టుబాట్లను జవ దాటం..

**- దుబ్బకట్ల లక్ష్మయ్య, గిరిజన సంఘం నాయకుడు**

సంస్కృతి, సాంప్రదాయం, కట్టుబాట్లకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తాం. ఆదివాసీల గ్రామ పెద్దలు ఏ నిర్ణయం అయితే తీసుకుంటారో.. దానికి కట్టుబడి పనిచేస్తాం. పండుగలను సైతం గ్రామ పెద్దలు నిర్ణయించిన రోజునే జరుపుకుంటాం. ఆప్యాయత అనురాగాల నడుమ అందరం కలిసికట్టుగా నిర్ణయం తీసుకుంటాం.



కష్టం.. మాకిష్టం



ఇలవేల్పు సమ్మక్క సారలమ్మ



పండుగ.. పబ్బం

## ● స్ఫూర్తినిచ్చిన పోరాటాలు

ఆదివాసీలు సంస్కృతీ సంప్రదాయాలను కంటికి రెప్పలా కాపాడుకుంటున్నారు. తమ ఆరాధ్య దైవాలను ఏడాది పొడవునా స్మరించుకోవడం వారి సంస్కృతిలో భాగం. ఏడాది పాటు పండుగలు జరుపుకోవడం ఆనవాయితీ. పండుగైన పబ్బమైన ఆటపాటలకు ప్రాధాన్యమిచ్చి సంతోషం, వినోదం పొందుతారు. ఆదివాసీల విశిష్ఠ జీవన శైలి ప్రతీ ఒక్కరిని ఆకర్షిస్తుంది. కొమరంభీం, రాంజీగోండ్, ఇంద్రవెల్లి పోరాటాలు జాతీయ దృష్టిని ఆకర్షించాయి. సమ్మక సారలమ్మ పోరాటాలు స్ఫూర్తినిచ్చాయి.

## ● పోడు వ్యవసాయం

ఆదివాసీలు అడవిలో పోడు వ్యవసాయం చేస్తూ వచ్చినదాంట్లోనే తృప్తిచెందుతారు. పోడు వ్యవసాయం నిషేదించి పోడు భూములనుంచి గిరిజనులను వెళ్లగొడుతున్న తరుణంలో గిరిజనులు వ్యవసాయానికి దూరమై కూలీలుగా మారుతున్నారు. కొన్ని ప్రాంతాల్లోని ఆదివాసీలు ఇప్పుడిప్పుడే చదువు వైపు మొగ్గు చూపుతున్నారు.

## ● జీవన శైలి విభిన్నం

అరచేతిలో అన్ని చూసుకునే నేటి ఆధునిక ప్రపంచంలో గిరిజనుల జీవనశైలి ఓ ప్రత్యేకం. సంస్కృతీ సంప్రదాయాలను గిరి దాటరు. సహజసిద్ధ వనరుల నుంచి తయారు చేసుకున్న పరికరాలనే వినియోగిస్తారు. అడవి తల్లి ఒడే వారికి నీడ. అక్కడి రాళ్లు, చెక్కలనే నిత్యావసరాలకు ఉపయోగపడే వస్తువులుగా తయారు.

## ● పండుగలంటే ప్రాణం

గిరిజనుల పండుగలు ఎంతో విభిన్నంగా విశిష్ఠంగా ఉంటాయి. ఆదివాసీల పండుగలు వారి జీవనశైలిని ప్రతిబింబిస్తాయి. గిరిజనులు ప్రధానంగా ఆరు రకాల పండుగలు జరుపుకుంటారు.

### భూమి పండుగ, విత్తు పండుగ

ఈ పండుగను మే చివరివారం లేదా జూన్ మొదటి వారంలో చేస్తారు. ఇందులో సుంకుల పండుగ ఉంటుంది. విత్తుపండుగకు మూరహూర్తం పెట్టుకొని ఇల్లుపూతలు, మామిడాకు వేపాకు తోరణాలు కట్టి గూడెంలోని పెద్దలను కలిసి సుంకులు (విరాళాలు) సేకరిస్తారు. వాటితో కోళ్లు, మేకలు కొనుగోలు చేసి పండుగా జరుపుకుంటారు.

### పొట్ట పండుగ

పిల్లల కోసం ఈ పండుగ జరుపుకుంటారు. విత్తనాలు వేసిన తర్వాత పంట పొట్టకు రాగానే పండుగ చేస్తారు. గ్రామ పెద్దలు నిర్ణయించిన రోజే పండుగా చేసి కొత్తగా పండించిన కూరగాయలు మొక్కజొన్న కంక్కులు తిటారు. ముందుగా కుల దేవతలైన సమ్మక్కసారలమ్మ దేవతలకు పెట్టిన తర్వాత వారు తింటారు.

### మండమెలిగే

సంక్రాంతి తర్వత జనవరి చివరి వారంలో లేదా ఫిబ్రవరి మొదటి వారంలో సమ్మక్క సారలమ్మ పండుగ చేస్తారు. ఈ పండుగకు గిరిజనులు మేడారం భారీ స్థాయిలో తరలివస్తారు.

### కొత్తుల పండుగ

ఈ పండుగను ఉత్తర కార్తె మొదటి వారంలో సెప్టెంబర్‌లో నిర్వహిస్తారు. గిరిజనులు పెద్దలపండుగా అంటారు. ఆ రోజున వరికంకులు, మామిడి, వేపాకుతోరాణాలు కట్టి ఇలవేల్పులను కొలుస్తారు. వచ్చేటపుడు ఇప్పా ఆకులు పాల ఆకులు తెచ్చుకొని అందులో కొత్త వరి కంకులతో వండిన అన్నం వడ్డెదొరతో తల్లికోడితో మొక్కుతారు. ఆ వడ్డెర దొర కాళ్లు చిన్న కోడలు లేదా ఇంటికి పెద్ద కోడలు కడిగి దండం పెడాతారు. ఇలా వడ్డెర.. ఆకులలో పరమన్నం అందరికి పెట్టి కొత్త దంపతులను పెద్దలతో కలిసినట్లుగా భావిస్తారు.





# తీరు మార్చుకోకుంటే బుద్ధి చెబుతా

- కోవలక్ష్మి చేసిన అభివృద్ధి కనిపించడం లేదరా...
- చదువు ఉంటే సరిపోదు.. మహిళతో ఎలా మాట్లాడాలో నేర్చుకో శ్యాం నాయక్
- అధికారులా లేక.. మీరు కాంగ్రెస్ కార్యకర్తలా..
- అధికారులు కాంగ్రెస్ కార్యకర్తల వ్యవహరిస్తున్నారు
- శ్యాం నాయక్‌పై కోవ లక్ష్మి ఘాటు వ్యాఖ్యలు..
- విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కోవలక్ష్మి

**ఆసిఫాబాద్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ శ్యామ్ నాయక్ తీరు మార్చుకోకపోతే తగిన బుద్ధి చెబుతామని ఎమ్మెల్యే కోవలక్ష్మి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. చదువు ఉంటే సరిపోదనీ మాట్లాడే సంస్కారం నేర్చుకోవాలని హితవు ఆదివాసి మహిళ ఎమ్మెల్యే అని కూడా చూడకుండా శ్యాం నాయక్ వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసిఫాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోవలక్ష్మి చేసిన అభివృద్ధి పనులు కనిపించడం లేదరా శ్యాం నాయక్.. అయితే గల్లిగల్లి వెళ్లి ప్రజలను అడుగుదాంరా.. అని సవాల్ విసిరారు. మీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండేళ్ళ కావస్తున్నా... ప్రతీ పక్షం ఎమ్మెల్యేనైనా తనకు నియోజకవర్గ అభివృద్ధికి ఒక్క రుపాయ ఇచ్చి పాపాన పోలేదని ఆరోపించారు. నీకు దమ్ముంటే ప్రభుత్వం నుంచి నిధులు తీసుకోచ్చి నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న వంతెన నిర్మాణ పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ నాయకులే అడ్డుపడుతున్నారని ఆరోపించారు. రాజకీయ భవిష్యత్తును ఇచ్చిన కేసీఆర్‌నే మాజీ ఎమ్మెల్యే రేఖ నాయ క్ ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతుందని, ఇక్కడ శ్యాం నాయక్ కూడా అలాగే వ్యవహరిస్తున్నారన్నారు. మాజీ మంత్రి భీమ్రావు కూతురుగా తమకు మంచి పేరు ఉందని నిజాయితీతో ఉంటామన్నారు. నన్ను పార్టీ మారాలని చాలా మంది ఫోన్ చేసి ఒత్తిడి తెచ్చిన నిజాయితీ, నిబద్ధతతో బిఆర్ఎస్ పార్టీలో కొనసాగుతున్నానని హాట్ కామెం ట్స్ చేశారు. తన వ్యక్తిగత జీవితంపై మరోసారి మాట్లాడితే సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మీరు అధికారుల లేక.! కాంగ్రెస్ కార్యకర్తలా...**

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై మాట్లాడండి.. గత పాలన గురించి మీకేం అవసరం అని అదనపు కలెక్టర్ (రెవెన్యూ)ను ఉద్దేశించి ఎమ్మెల్యే కోవ లక్ష్మి ఘాటుగా వ్యాఖ్యానించారు. మీ విధులు మీరు చేసుకోండి. రాజకీయాలు చేయకండి.. ఎమ్మెల్యేగా తన పూర్తి సహకారం ఇస్తానని చెప్పారు. కానీ అధికారులని మరిచి కాంగ్రెస్ కార్యకర్తల వ్యవహరించడం సరికాదన్నారు. సమావేశంలో నాయకులు బుర్స పోచయ్య, సరస్వతి, అలిబిన్ హైమద్, శ్రీధర్, అజయ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# వేయని రోడ్డుకు బిల్లు.. ఖజానాకు చిల్లు.. అధికారుల చర్యలు

- కదిలించిన 'ప్రభాత సమాచారం' కథనం
- కదిలిన యంత్రాంగం
- ఎడ్‌బిడ్ రోడ్డు వ్యవహారంపై నిర్మల్ జిల్లా కలెక్టర్ సీరియస్
- పోలీసులకు ఫిర్యాదు చేసిన తహసీల్దార్
- క్రిమినల్ చర్యలకు రంగం సిద్ధం


10
వేయని రోడ్డుకు బిల్లు.. ఖజానాకు చిల్లు
- చేయని పనికి రూ.7లక్షలు మంజూరు
- సీసీ రోడ్డు వేయకుండానే బిల్లు మంజూరు
- ముథోల్ మండలం ఎడ్‌బిడ్‌లో మాయాజాలం
- హుటాహుటిన పనులు ప్రారంభం
- కలెక్టర్ ఆదేశాలతో పనుల నిలిపి వేత
- నకిలీ బిల్లుల వ్యవహారంలో ఏఈపై వేటు
- ఉత్తర్వులు జారీచేసిన కలెక్టర్ అభిలాష అభినవ్
- చర్యలు తీసుకోవాలని డిమాండ్

సర్పంచులు, కాంట్రాక్టర్లు ప్రభుత్వం మంజూరు చేసిన అభివృద్ధి పనులను పూర్తి చేసి సంవత్సరాలు గడిచిపోతున్నా బిల్లులు రాక లబోదిబోమంటున్నారు. కొందరు అప్పులు చేసి బిల్లులు రాక ఆత్మహత్యలు సైతం చేసుకుంటున్నారు. అయితే ముథోల్ మండలం ఎడిబ్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మంజూరైన సీసీ రోడ్డు వేయకుండా బిల్లు మంజూరు చేసిన వైనం చర్చనీయాంశమైంది. పంచాయతీరాజ్ శాఖ ఏఈ తీరుపై సర్వత్రా విమర్శలున్నాయి. ఈ సంఘటనపై ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

ఎడ్‌బిడ్ రోడ్డుపై ప్రభాత సమాచారంలో ప్రచురితమైన కథనం



**ముథోల్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

ముథోల్ మండలంలోని ఎడ్‌బిడ్ గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరు అయిన సిసి రోడ్డు వేయకుండా బిల్లు మంజూరు చేయడంపై నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సీరియస్ అయ్యారు. సిసి రోడ్డు వ్యవహారం గురువారం బయటకు మీడియా ద్వారా పోక్కటంతో కలెక్టర్ ఇప్పటికే పంచాయతీ రాజ్ ఏఈ సురేందర్‌పై సస్పెన్షన్ వేటు వేశారు. పనిచేయకుండా బిల్లు చేయటంలో హస్తమున్న బాధ్యులపై చర్యలు తీసుకోవడానికి రంగం సిద్ధం చేశారు. తాజాగా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం రాత్రి పనిచేయుకున్న సిసి రోడ్ బిల్లు మంజూరు చేసిన సంఘటనపై చర్యలు తీసుకోవాలని ముథోల్ తహశీల్దార్ శ్రీలత ముథోల్ పోలిస్ స్టేషన్ ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం నిధులను దుర్వినియోగానికి పాల్పడిన బాధ్యులు అయిన వారిపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయంపై ఎస్ఐ బిట్ల పెర్సిస్‌ను 'ప్రభాత సమాచారం' వివరణ కోరగా ఎడ్‌బిడ్ సిసి రోడ్డు వ్యవహారంలో బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని తహశీల్దార్ పిర్యాదు చేశారని తెలిపారు. విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు.



## జిల్లాలో మొదటిసారిగా
# 'ఉయ్యాల' సెంటర్

- పసికందులను పడేయకుండా ఏర్పాట్లు
- ఇటీవలి ఘటనతో కార్యక్రమం అమలుకు కలెక్టర్ ఆదేశాలు
- బైంసాలో ప్రారంభించిన డీసీహెచ్, డీఎంహెచ్‌వో

**ముథోల్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

పుట్టిన పసికందులను వివిధ కారణాలతో తల్లిదండ్రులు చెత్తలో,ముళ్ళ పొదల్లో పడేయకుండా ఉండడానికి జిల్లాలో మొదటిసారిగా ఉయ్యాల సెంటర్‌ని డిసిహెచ్ సురేష్ కలిసి డీఎంహెచ్వో రాజేందర్ భైంసా ఏరియా ఆసుపత్రిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ రాజేందర్ మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశాల మేరకు ఈ సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గురువారం భైంసా పట్టణంలోని నెలలు నిండని ఓ పసికందు పిండాన్ని మురికి కాలువలో పడేసిన దృశ్యం అందరిని కలచివేసిందని,ఈ ఘటనలు పునరావృతం కాకూడదని ఆలోచనతో ఈ కార్యక్రమానికి పూనుకున్నట్లు తెలిపారు. వివిధ కారణాలతో తల్లిదండ్రులు తమకు వద్దనుకున్న శిశువులను చెత్త కుప్పలు, ముళ్ళ పొదలు,మురికి కాల్వల వద్ద కాకుండా ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఉయ్యాల సెంటర్లోని ఉయ్యాలలో వేయాలని సూచించారు. ఇలా ఉయ్యాలలో వేసిన తల్లిదండ్రుల వివరాలు గోప్యంగా ఉంచుతామని, ఆ శిశువులను ఆదిలాబాద్ రిమ్స్, ఐసిడిఎస్ కేంద్రాలకు అప్పజెప్పి పిల్లలు పెంచుకోవాలనే పేరెంట్స్ కి నిబంధనల మేరకు అప్పజెప్పుతామని అన్నారు. ఈ సెంటర్ ప్రారంభోత్సవంలో ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్ ఉప్పరి కాశీనాథ్, డాక్టర్లు, స్టాఫ్ సిబ్బంది తదితరులు ఉన్నారు.


విలేకరులు కావలెను

ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.

ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి

9440977660, 9110718194

PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY


# కేంద్ర మంత్రులను కలిసిన ఎంపీ నగేష్

**ఆదిలాబాద్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

కేంద్రంలోని పలువురు మంత్రులను ఆదిలాబాద్ ఎంపీ గోడం నగేష్ కలిశారు. ఢిల్లీలో శుక్రవారం కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జయోల్ ఓరం, కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంధర్ సింగ్ షెకావత్ లను కలిసిన ఎంపీ తన పార్లమెంట్ పరిధిలోని పలు సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకెళ్లారు. ఆదిలాబాద్ జిల్లాలో నవోదయ పాఠశాల మంజురు చేయాలని కేంద్ర విద్యా-శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు విన్నవించారు. అదేవిధంగా కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని సిర్పూర్(యూ) మండలంలో గిరిజన ఏకలవ్య, గిరిజన మాడల్ పాఠశాల మంజూరు చేయాలని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి జయోల్ ఓరం వినతిపత్రం అందజేశారు. నిర్మల్ జిల్లాలోని బాసర సరస్వతి అమ్మవారి ఆలయాన్ని ప్రసాద్ పథకంలో చేర్చాలని కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేందర్ సింగ్ షెకావత్ ని కోరారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియో-జకవర్గంలోని పలు అభివృద్ధి పథకాలు మంజురు చేయాలని విన్నవించడంతో మంత్రులు తమ సానుకూలతను వ్యక్తపర్చినట్లు ఎంపీ నగేష్ తెలిపారు.



## 12న తాంసిలో అధికారికంగా
# పొలాల అమావాస్య పండుగ
### ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించిన ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్, ఆగస్టు 8 (ప్రభాత సమాచారం)**

రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో రానున్న పొలాల అమావాస్య పండుగను తాంసిలో అధికారికంగా నిర్వహించనున్నారు. ఈ ఏర్పాట్లను సమీక్షించేందుకు కలెక్టర్ రాజర్షి షా ఈనెల 12న ఎంపీడీఓ కార్యాలయంలో సమావేశం నిర్వహించాలని శుక్రవారం అధికారులను ఆదేశించారు.